వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శుక్రవారం 4 , నవంబర్, 2022 16 పేజీలు

## అర్హులైన రైతులకు న్యాయం చేస్తాం



జిల్లా కలెక్టర్ కె. శశాంక 16లో..

# ధర ఆశాజనకం దిగుబడి నిరాశాజనకం



**డివిజన్ వ్యాప్తంగా 58612 ఎకరాలలో పత్తి పంట సాగు**

**గులాబి రంగు పురుగు ఆశించడంతో గణనీయంగా తగ్గిన దిగుబడి**

ప్రభాతవార్త, నర్సంపేట: తెల్లబంగారం తమ ఇంట సిరులు కురిపిస్తుందనే ఆశతో ప్రతి యేడు డివిజన్‌లోని రైతులు పత్తి పంటను సాగు చేస్తున్నారు. వాతావరణ పరిస్థితులు చీడపీడల కారణంగా ప్రతి యేడు పత్తిపంటలో దిగుబడి తగ్గుతుందే తప్ప పెరగడం లేదు. గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా మార్కెట్‌లో పత్తికి ధర ఆశా జనకంగా ఉంటుంది కాని దిగుబడి మాత్రం రైతులకు నిరాశే మిగులుస్తుంది.



2 లో..

## మేడారానికి పోటెత్తిన భక్తజనం



2లో..

**వనదేవతలకు ఛత్తీస్‌గఢ్ ఎమ్మెల్యేల పూజలు**

**సమ్మక్క సారలమ్మలకు చీర, సారె సమర్పణ**

**భక్తులకు ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు**

**జాతర పరిసరాల్లో భక్తులు విడిది, వంటవార్పు**

తాడ్వాయి, ప్రభాతవార్త : ప్రపంచంలోనే ప్రసిద్ధిగాంచిన మేడారం పుణ్యక్షేత్రం భక్తజనంతో కిటకిటలాడుతుంది. బుధ, గురు, ఆదివారాలలోనే కాకుండా ప్రతి రోజు పొరుగు రాష్ట్రాల నుండి భక్తులు వేలాదిగా తరలివస్తున్నారు. సమ్మక్క సారలమ్మల గద్దెలు భక్తులతో పోటెత్తి పోతున్నాయి. పొరుగునగల ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం ఎమ్మెల్యేలు దేవతలను దర్శించుకున్నారు.

## ఎండిపోయిన హరితహారం మొక్కలు



16లో..

**పాలకులు, అధికారుల నిర్లక్ష్యం**

నడికూడ,ప్రభాతవార్త: నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామ పరిధిలో హరితహారంతో భాగంగా మెయిన్ రోడ్డుకు నాటిన ఎవెన్యూ ప్లాంటేషన్ మొక్కలు పూర్తిగా ఎండిపోయినవి. నాటిన మొక్కల కాడలు మాత్రమే కనిపిస్తున్నవి. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా హరితహారం పేరుతో లక్షలు ఖర్చు పెట్టి మొక్కలు నాటిస్తే పాలకులు అధికారులు మాత్రం ప్రజాధనాన్ని వృధా చేస్తూ ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగారుస్తున్నారు.

## మానుకోటలో ట్రాఫిక్ కష్టాలు

**జిల్లా కేంద్రమైనా మారని తీరు**

**వైఫల్యానికి కారకులు ఎవరు?**

**చోద్యం చూస్తున్న అధికారులు**



2 లో..

మహబూబాబాద్, ప్రభాతవార్త: ఒకప్పుడు మహబూబాబాద్ రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఉన్నప్పటి నుండి జిల్లా కేంద్రంగా అయినప్పటికీ ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు. ప్రధానంగా పట్టణంలోని నెహ్రూసెంటర్, శ్రీనివాస థియేటర్, తొర్రూరు బస్టాండ్, రైల్వే స్టేషన్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వెళ్లే ప్రధాన రహదారి, రైల్వే స్టేషన్ నుండి మున్సిపల్ కార్యాలయం, వ్యవసాయ

### ధర ఆశాజనకం

# దిగుబడి నిరాశాజనకం

(మొదటి పేజీ తరువాయి..)

ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్‌లో డివిజన్ వ్యాప్తంగా 58612 ఎకరాలలో పత్తి పంట సాగు కాగా దిగుబడి 4,68,898 కింటాళ్లు దిగుబడి వస్తుందని వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. కాని ప్రతి యేడు దిగుబడి పడిపోవడంతో రైతులకు కనీసం పెట్టుబడి కూడా రావడం లేదు. అధిక వర్షాల కారణంగా తెగుళ్ల బారిన పడి దిగుబడి తగ్గుతుండటం ఒక ఎత్తు అయితే మరోపక్క గులాబి రంగు పురుగు ఆశించడంతో గణనీయంగా దిగుబడి తగ్గుతుంది. ఒక్కో ఎకరానికి రూపాయలు 20వేల పైగా పెట్టుబడి పెడుతున్నప్పటికి దిగుబడి సైతం కనీసం ఐదు క్వింటాళ్లు కూడా రావడం లేదు. దీంతో రైతులు నష్టాల భారిన పడుతున్నారు. గురువారం నర్సంపేట మార్కెట్‌లో క్వింటా పత్తి ధర 8160 ధర పలకగా ఎనుమాముల మార్కెట్లో రూపాయలు 8050 మాత్రమే పలికింది. ఆసియా ఖండంలోనే అతిపెద్ద మార్కెట్‌గా చెప్పుకుంటున్న ఎనుమాములో మార్కెట్లో కంటే నర్సంపేట మార్కెట్‌లో పత్తికి అధిక ధర పలకడంతో రైతులు సంతోషం వ్యక్తం



చేస్తున్నారు. కాని దిగుబడి మాత్రం తక్కువ రావడంతో దిగాలు పడుతున్నారు. ప్రస్తుత సీజన్‌లో మార్కెట్‌కు వేల సంఖ్యలో పత్తి బస్తాలు రావాల్సి ఉండగా కేవలం రెండంకెల సంఖ్యల్లో మాత్రమే బస్తాలు రావడంతో అడ్తిదారులు సైతం నిరాషతో పత్తి కొనుగోలు చేపడుతున్నారు. అధిక దిగుబడి వచ్చినప్పుడు ధర లేదని ధర ఆశించిన మేరంతా ఉన్నప్పుడు దిగుబడి లేకపోవడంతో రైతన్నలు దిగాలు పడుతున్నారు. ఈ తంతు ప్రతి సంవత్సరంతో పాటు ఈ సంవత్సరం కూడా కొనసాగడంతో రైతులు నిరాష చెందుతున్నారు.

# మేడారానికి పోటెత్తిన భక్తజనం

(మొదటి పేజీ తరువాయి..)

కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు వారికి సంబంధించిన మండల పార్టీ, జిల్లా పార్టీల ప్రజాప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, అదిక సంఖ్యలో రావడంతో గద్దెల ప్రాంతం అంతా నిండిపోయింది. సమ్మక్క సారలమ్మ దేవతలకు మొక్కులు సమర్పించి చీరె సారెలను సమర్పించారు. పసరా సీ.ఐ శంకర్, తాడ్వాయి ఎస్సై వెంకటేశ్వరరావు, పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టారు. గద్దెల నుండి జంపన్నవాగు వరకు రోడ్డుపై ట్రాఫిక్ జాం కాకుండా వాహనాలను రద్దీ లేకుండా చూశారు. అంతేకాకుండా గద్దెల చుట్టూ వాహనాలు నిలవకుండా పార్కింగ్ స్థలంలోకి పంపించారు. గద్దెల చుట్టూ జాతర పరిసరాల్లో విడిది చేసి వంటవార్పు చేశారు. మినీ జాతర వచ్చే ఏడారి ఫిబ్రవరి మూడవ వారంలో నిర్వహించనున్నారు. మినీ జాతర సమీపిస్తుండడంతో పొరుగు రాష్ట్రాలు దేశ విదేశాల నుండి వేలాదిమంది పర్యాటకులు మేడారంను సందర్శిస్తున్నారు. దీంతో మేడారం అంతా భక్తులతో నిండి పోతుంది. భక్తులకు అసౌకర్యం కలగడంతో ఇబ్బందులు పడుతున్నారు. త్రాగునీటి సౌకర్యం లేక బయట ప్రాంతాల నుండి ప్లాస్టిక్ టిన్నులతో తెచ్చుకుంటున్నారు. జంపన్నవాగులో మెట్లపై నల్లాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# గోళ్ళపాడు చానల్ అభివృద్ధి పనులపై కలెక్టర్ పరిశీలన



**ఖమ్మం,నవంబర్ 3ప్రభాతవార్త:**

గోళ్ళపాడు ఛానల్‌పై చేపడుతున్న పలు అభివృద్ధి, సుందరీకరణ పనులను జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభితో కలిసి గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రకాశ్‌నగర్, సుందరయ్యనగర్, పంపింగ్‌వెల్ రోడ్, మంచికంటి నగర్, రంగనాయకుల గుట్ట వరకు కాలి నడకన పనుల పురోగతిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోళ్ళపాడు చానల్ ఆధునీకరణ, సుందరీకరణ పనుల్లో భాగంగా పట్టణ ప్రకృతి వనాల అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. పంపింగ్‌వెల్ రోడ్, రంగనాయకులగుట్ట, సుందరయ్య పార్కు ముందు, వెనుక భాగాలలో, దాల్ మిల్ వద్ద మొత్తం 5వ పట్టణ ప్రకృతి వనాలు అభివృద్ధి పర్చుతున్నట్లు ఆయన తెలిపారు. ఇట్టి పార్కుల్లో పిల్లల ఆట పరికరాలు, ఒపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్‌లు, రెండు చోట్ల ఫౌంటెన్,గ్రీనరీలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు. పట్టణ క్రీడా ప్రాంగణంలో స్థానిక యువతకు ఆసక్తి గల క్రీడలకు సంబంధించి కోర్టుల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. పట్టణ ప్రజలకు ఆహ్లాద వాతావారణానికి, ఆరోగ్య పరిరక్షణకు పట్టణ ప్రకృతి వనాలు ఏర్పాటుతో పాటు,ఒపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్‌ల ఏర్పాటు చేసినట్లు వీటిని సద్వినియోగం చేసుకోవాలనాన్నరు. కలెక్టర్ వెంట కార్పొరేటర్ రుద్రగాని శ్రీదేవి, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్,మున్సిపల్ ఇఇ కృష్ణలాల్,మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ మల్లీశ్వరి, మున్సిపల్ ఇంజనీర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోడుభూమి ఆశతో ప్లాంటేషన్ నరికితే ప్రభుత్వ సంక్షేమ పథకాలు కట్



**చంద్రుగొండ, నవంబర్ 3 - ప్రభాతవార్త:**

పోడు భూమి వస్తుందన్న ఆశతో అడవిలో వేసిన ప్లాంటేషన్ మొక్కలు నరికితే వారిని గుర్తించి ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలతో పాటు ధరణిలో ఉన్న వారి పట్టా రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ఆదేశాలు జారీ చేసినట్లు స్థానిక ఫారెస్టు అధికారి రేంజర్ శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఫారెస్టు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... 2005 కంటే ముందు పోడు భూమి కొట్టి ఉండాలని,వారిపై కేసులు అయి అలానే అదే భూమిలో వారు సాగులో ఉండాలని, అలా ఉన్న అర్హులందరికీ పట్టాలు వస్తాయని అన్నారు. అలా కాకుండా మండలంలోని కొందరు అత్యాశతో అడవుల్లో వేసిన ప్లాంటేషన్‌లో మొక్కలను నాశనం చేసిన సంఘటనలు ఉన్నాయని, అందులోనే భాగంగా బుధవారం రాత్రి రావికంపాడు గ్రామం పోకలగూడెం బీట్ పరిధిలో రెండు సెక్టార్లలో ప్లాంటేషన్‌ఓ వేసిన మొక్కలు రాత్రి వేళలో కొందరు నరకడంతో గురువారం అటవీ అధికారులతో పాటు ఎంపీడీవో అన్నపూర్ణ, రెవెన్యూ అధికారులు ఆర్ఐ ముత్తయ్య, పోలీస్ సిబ్బంది, సర్పంచ్, సెక్రటరీలు వెళ్లి నరికిన ప్లాంటేషన్‌ను పరిశీలించారు. నరికిన మొక్కల విలువ సుమారు రూ. 2,79,000 ఉంటుందని అన్నారు. అదే విధంగా గతంలో కూడా మద్దుకూరు గ్రామం మంగళబోడ్ ప్రాంతంలో వేసిన మరో సెక్టార్లలో మొక్కలు నరకడం జరిగిందన్నారు. వాటి విలువ సుమారు 1.34,000 ఉంటుందన్నారు. మొక్కలను ధ్వంసం చేసిన వారిని గుర్తించి వారి నుంచి రికవరీ చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. పోడు పేరుతో నరికిన పోడు భూములు అంతా గూగుల్ మ్యాప్‌లో ఉందని, ఎప్పుడు ఏ సంవత్సరంలో అడవులు ఉన్నాయో ఎప్పుడు అడవులు నరికి పోడు సాగు చేశారో కళ్లకు కట్టినట్లుగా కనరిపిస్తుందని, ఎవరైనా సరే చట్ట వ్యతిరేక పనులు చేసి జైలుపాలు కావొద్దని శ్రీనివాసరావు తెలిపారు.

# మానుకోటలో ట్రాఫిక్ కష్టాలు





(మొదటి పేజీ తరువాయి..)

మార్కెట్ వరకు ప్రధానంగా చిరు వ్యాపారులతో పాటు రోజువారి కూలీ పనులు చేసుకునేవారు రోడ్డు ఇరువైపుల ఉండడం వలన సామాన్య ప్రజలు, వాహనదారులు అనేక ఇబ్బందలు పడుతున్నారు. ఇలాంటి సమయంలో ట్రాఫిక్ సమస్య ఉందని రోడ్డుకు ఇరువైపుల ఉన్న చిరువ్యాపారులను అక్కడ నుండి లేకుండా పంపిస్తున్నారు. అయితే ఇక్కడ మరొక విషయమేమిటంటే నెహ్రూసెంటర్‌లోనే మూలమలుపు వద్ద తోపుడు బండ్లు ఉండడం వలన వాహనదారులకు ఇబ్బందులు కలుగుతన్నాయని పట్టణ ప్రజలు ఆరోపించారు. అదేవిధంగా శ్రీనివాస థియేటర్ సెంటర్, ఈశ్వర్ వాచ్‌కో మూలమలుపు వద్ద ఉన్న తోపుడు బండ్ల వలన అనేక ఇబ్బందులు తప్పడం లేదు. దీంతోపాటు తిరుమల ఐరన్ దుకాణం ప్రాంతంలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. ఇలా చెప్పుకుంటూ పోతే మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో అనేక ప్రాంతాలలో ఇలాంటి సమస్యలే నెలకొని ఉన్నాయి. ప్రతిరోజు ట్రాఫిక్ పోలీసులు ఎంత అదుపు చేసినప్పటికీ మళ్ళీ యథావిధిగా కొనసాగుతూనే ఉంటుంది. గతంలో చిరువ్యాపారులతో పాటు మరికొంతమంది పెద్ద వ్యాపారులకు కూడా ట్రాఫిక్ సమస్యపై పలుమార్లు పోలీసులు అవగాహన కల్పించిన యథావిధిగానే ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతుంది. ప్రధానంగా మహబూబాబాద్ పట్టణంలో రోడ్ల వెడల్పు పనులు అయినప్పటికీ పాతపద్దతిగానే రోడ్ల పరిస్థితి ఉన్నది. దీంతో పాటు ప్రధానంగా కొంతమంది వ్యాపారస్తులు రోడ్లకు ఇరువైపుల పెద్ద భవనాలు నిర్మించుకొని పార్కింగ్ స్థలాలు కేటాయించకపోవటం వలన మరో సమస్యగా నెలకొంది. ఇప్పటికైన ఉన్నతాధికారులు మహబూబాబాద్ పట్టణంలో అనేక సంవత్సరాలుగా నెలకొని ఉన్న ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపి చిరవ్యాపారులకు, వాహనదారులకు, సామాన్య ప్రజలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఉండే విధంగా చూడాలని పలువురు కోరుతున్నారు. లేకుంటే జిల్లా కేంద్రానికి వివిధ పనుల కోసం నిత్యం జిల్లా నలుమూలల నుండి అనేకమంది బాటసారులతో పాటు వాహనదారులు వచ్చి పోవటం వలన రద్దీ పెరిగి ట్రాఫిక్ సమస్య మరింతగా పెరిగే ప్రమాదముందని, అందుకు అధికారులు అలా కాకముందే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

**మున్సిపాలిటీ అధికారుల చొరవ చూపాలి**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సమస్య వస్తుందంటే అందులో మున్సిపల్ అధికారుల పాత్ర కీలకం ఉండాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ట్రాఫిక్ సమస్య రావడం వలన పోలీసులే కీలక భూమిక పోషిస్తున్నారని, దీనికి తోడు మున్సిపల్ అధికారుల సహకారం ఉంటే రోడ్డుకు ఇరువైపుల చిరువ్యాపారం చేసుకుంటున్న వారి సమస్యలకు పరిష్కారం చూపించవచ్చని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## మున్సిపల్ చట్టాలపై అవగాహన ఉండాలి : కలెక్టర్

**కొత్తగూడెం, నవంబర్ 3 - ప్రభాతవార్త:**

మున్సిపల్ చట్టాలపై సిబ్బంది సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. గురువారం కొత్తగూడెం క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కొత్తగూడెం, ఇల్లెందు, పాల్వంచ, మణుగూరు మున్సిపల్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. పుర ప్రజలకు సేవలు అందించడంలో సిబ్బంది సైనికుల్లా పనిచేయాలని అన్నారు. వీఆర్‌వోలను ప్రభుత్వం జూనియర్ అసిస్టెంట్‌లుగా నియమించినందున 38 మంది వీఆర్‌వోలు మున్సిపల్ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్నారన్నారు. మున్సిపల్ విధులు విధానాలు, చట్టం ప్రాధాన్యతను కూలంకశంగా తెలు సుకొని ప్రజలకు విస్తృత సేవలందించాలన్నారు. మునర్సిపాలిటీ ద్వారా ప్రజలకు అందించే సేవలను ప్రభుత్వం సరళతరం చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కమిషనర్లు నవీన్, అంకుషావలి, శ్రీకాంత్, మాధవి, డీఈ లు, ఏఈలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, జూనియర్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

# ఓటమి భయంతోనే ఈటలపై దాడికి దిగిన టీఆర్ఎస్ గుండాలు

**- బీజేపి మండల అధ్యక్షుడు కుమారస్వామి**

*సంగెం నవంబర్ 3, ప్రభాతవార్త*

మునుగోడు ఉప ఎన్నికల్లో ఎలాగో ఓడిపోతామని, ఓటమి భయంతోనే బీజేపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌పై టీఆర్ఎస్ గుండాలు దాడి చేయడం హేయమైన చర్య అని సంగెం మండల బీజేపి పార్టీ అధ్యక్షులు బుట్టి కుమారస్వామి అన్నారు. ఇటీవల ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పై దాడి జరిగిన సంఘటనపై గురువారం బీజేపి మండల పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కుమారస్వామి పాల్గొని ధర్నా నిర్వహించి సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నిల్లో టీఆర్ఎస్



పార్టీ ఓటమి చెందడం ఖాయమని హుజురాబాద్‌లో జరిగిన ఓటమి ఘటనే టీఆర్ఎస్‌కు ఎదురుదెబ్బ తగలక తప్పదని ఈ దెబ్బతో రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్ (బీఆర్ఎస్) పార్టీ ఖేల్ ఖతం, దుకాణం బంద్ అవుతుందని ఇక కారు ఇనుప తుక్కుకు అమ్ముకోవాల్సిందేనని ఆయన ఎద్దేవా చేశారు. టీఆర్ఎస్ పార్టీ గుండాలు మరోసారి ఇలాంటి దాడులకు పాల్పడితే బీజేపి పార్టీ కార్యకర్తల రుచి ఏమిటో చూపిస్తామని ఖబర్దార్ బిడ్డల్లారా అంటూ ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపి మండల పార్టీ ఎండీ రహమతుల్లా మండల సోషల్ మీడియా కన్వీనర్ రంగరాజుకృష్ణా పటేల్ మండల బీజేపీ సీనియర్ నాయకులు తక్కళ్లపల్లి వెంకటేశ్వర్‌రావు, ఎన్ సమ్మిరెడ్డి, బి. వీరస్వామి, సురేందర్, ఉపాధ్యక్షుడు బీ. కోటేశ్వర్ రావు, నాయకులు భూక్య వెంకన్న, పిట్టల అశోక్, ఎం. రాజవీరు, బైగోని ఎల్లగౌడ్, విష్ణు వర్ధన్, ఇమ్మడి బాబు, వి. నరేందర్, ప్రకాష్, రవీందర్, రమేష్, ఎస్ రాజు, కే. రమణాచారి, జి. రంజిత్, జి. రాజు, పీ. రాజేందర్, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# పుట్టకోట వందల ఎకరాల భూములు కబ్జా దారుల చేతిలోకి ...

**రంగాశాయిపేట కార్యదర్శి ఎం.సాగర్**

*మామునూర్ నవంబర్ 3ప్రభాతవార్త:*

వరంగల్ జిల్లా తిమ్మాపూర్ మామునూర్ సింగారం ప్రాతంలోని పుట్టకోటలో భూములను సిపిఎం పార్టీ బృందం సందర్శంచడం జరిగింది. కాకతీయుల కాలం నాటి పుట్టకోట సుమారు 18 వందల ఎకరాల కోట ఉండాలి కానీ 18 ఎకరాలు కూడా కనబడుటలేదన్నారు. కోట అంతా కబ్జా అవుతుంటే పురావాస్తు శాఖ అదికారులు నిమ్మకు నీరెత్తున్నట్లు గా వ్యవహరిస్తున్నారు. భూములన్ని దర్జాగా కబ్జాదారుల పాలవుతుంటే ఈ శాఖ నిద్రపోతుందా అని ప్రశ్నించారు. ఈ పుట్టకోట భూమి అంత పురావస్తు శాఖ కింద సెంట్రల్ గవర్నమెంట్ ఆధీనంలో ఉండాలి. కాకతీయ కాలం నాటి ఆనవాళ్ళ భవిష్యత్ తరాలకు కోట రూపాన్ని కూడా చూపించకుండా అందాకారంలోకి నేట్టేసే పద్ధతి వుంది. రియల్ ఎస్టేట్ పెరిడి కోటను కూడా ధ్వంసం, చేసి అమ్మేస్తున్న పరిస్థితి కనబడుతుంది అన్నారు. అందుకే పురావాస్తు శాఖ పరిధిలో ఉండ వలసిన ఈకోట అనవాళ్ళని గుర్తించి ప్రభుత్వం పురావస్తుశాఖ వాళ్ళు ఈ కోటకు



సంబంధించిన హద్దులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ భూములను కబ్జాదారుల నుండి స్వాధీనం చేసుకోకపోతే ప్రజలందరి సమీకరించి పెద్ద ఎత్తున సిపిఎం ఆధ్వర్యంలో పోరాటన్ని కొనసా గిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రంగా శాయిపేట ఏరియా కమిటి సభ్యులు గణేపాక ఓదెలు, ఎం ప్రత్యూష, డి సాంబమూర్తి, ఎస్ దాసు, కెబాబు, ఎస్ సురేష్, ఎస్ మల్లమ్మ, సీపీఎన నాయకులు ఇమ్మడి శ్రీనివాస్, ఉసిల్ల కుమార్, సింగారం ప్రకాష్ కొత్తూరు అనిల్ సోషల్ మీడియా కార్యదర్శి గజ్జ చందు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలి

*దంతాలపల్లి, నవంబర్ 03, ప్రభాతవార్త*



ప్రభుత్వం మంజూరు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చేరే విధంగా చిత్తశుద్ధితో అధికారులు పనిచేయాలని జిల్లా ప్రజాపరిషత్ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపి వోలాద్రి ఉమ అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నీటిపారుదల శాశాధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతులకు సాగునీరు సకాలంలో ఇవ్వలేకపోవడం వలన పంటలు ఎండిపోతున్నాయన్నారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకం ద్వారా గత కొన్ని నెలలుగా పనులు చేసిన కూలీలకు సకాలంలో బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారని, ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తీసుకురావడం జరిగిందని, ఈ సమస్యకు పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపి కొంపెల్లి సుజాత, ఎంపీడీవో గోవిందరావు, రైతుసమితి మండలాధ్యక్షులు మల్లారెడ్డి, మండల పంచాయితీ అధికారి అక్తర్ పాషా, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బైండోవర్‌ను ఉల్లంఘించిన నిందితుల రిమాండ్

**- ఎక్సైజ్ సిఐ రమేష్ చందర్**

*మహబూబాబాద్ రూరల్, నవంబర్ 03, ప్రభాతవార్త:*



కొంతమంది అక్రమ బెల్లం, గుడుంబా విక్రయాలు జరుపు తున్న క్రమంలో ఎక్సైజ్ శాఖాది. కారులు అక్రమ రవాణాలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయడం జరుగుతుంది. ఇలాంటి క్రమంలోనే మున్సిపాలిటీ పరిధిలోని గాంధీపురానికి చెందిన బానోత్ బుజ్జి, సాలార్‌తండాకు చెందిన భూక్యా బద్రి, బానోత్ కవిత, ఆంగోతు సరోజ, బూడిదగడ్డ తండకు చెందిన బానోత్ సునీత అనే ఐదుగురు మహిళా ముద్దాయిలు ఎక్సైజ్ శాఖకు చెల్లించాల్సిన రుసుములు చెల్లించకపోవడంతో న్యాయస్థానం తీర్పు ప్రకారం ఐదుగురు మహిళా నిందుతులను ఖమ్మం జైలుకు తరలించడం జరిగిందని గురువారం ఎక్సైజ్ సిఐ రమేష్ చందర్ తెలపారు.

## కారు ద్విచక్రవాహనమును ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు

*మరిపెడ, నవంబర్ 03, ప్రభాతవార్త:*

అతివేగంగా కారు వచ్చి ద్విచక్రవాహనమును ఢీకొనడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని గిరిపురం క్రాస్‌రోడ్డు వద్ద గురువారం చోటుచేసుకుంది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మరిపెడ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీవోగా విధులు నిర్వహిస్తున్న ఎడమల పూర్ణచందర్ రెడ్డి, గ్రామ పంచాయితీ కార్యదర్శి నరేష్‌లు ద్విచక్రవాహనంపై గ్రామాలలో సర్వే ముగించుకొని గిరిపురం క్రాస్‌రోడ్డుకు వస్తున్న క్రమంలో మరిపెడ నుండి కారు వచ్చి ద్విచక్రవాహనమును అతివేగంగా వచ్చి



ఢీకొట్టడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. క్షతగ్రాత్రులను మరిపెడ ప్రాథమిక వైద్యశాలకు తరలించగా వైద్యాధికారి రవి చికిత్స చేస్తున్నారు. ఇద్దరికీ ఎలాంటి ప్రాణహాని లేదని ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు.

## నేరాలు-దారుణాలు



# మానవ సేవయే మాధవ సేవ

**సేవ చేయడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి**

**-కాజీపేట ఏసీపీ శ్రీనివాస్, సీఐ శ్రీనివాస్**

**-మేముసైతం ప్రెస్ క్లబ్**

*ఎల్కతుర్తి, నవంబర్ 3, ప్రభాతవార్త*



ఎల్కతుర్తి మండలంలోని ఇంద్రానగర్ గ్రామంలో గొర్రె మార్త భర్త పోచయ్య కొన్ని రోజుల క్రితం బస్టాండ్ సమీపంలో నివాసం ఉంటున్న క్రమంలో విషయాన్ని తెలుసుకున్న ఎల్కతుర్తి సీఐ శ్రీనివాస్, ఎస్సై పరమేష్ ఇంద్రానగర్‌కు రావడం జరిగింది. పోలీస్ అధికారులు ఆమెకు ఇంద్రానగర్ బస్టాండ్ వెనకాల స్థలం సేకరించి ఇల్లు కట్టించడం జరుగుతుందని వారు తెలిపారు. కాగా ఈ సందర్భంగా గురువారం కాజీపేట ఏసీపీ రూ. 5వేలను, మేస్త్రీ గారికి ఇవ్వడం జరిగింది. ఎల్కతుర్తి పోలీస్టేషన్ నుంచి రూ. 1లక్ష ఆర్థిక సహాయం అందించినారు. గ్రామ సర్పంచ్ కడారి రమాదేవి ప్రసాద్, ఎంపీటీసీ బొంకూరి రజిత రవీందర్ 35 సిమెంట్ బస్తాలు ఇవ్వడం జరిగిందనీ, ఎల్కతుర్తి మండల ప్రెస్‌క్లబ్‌న ఉంచి కరెంటు సామాను, బుగ్గలు, ఫ్యాన్లు ఇవ్వడం జరిగిందని గొర్రె మార్తకు ఇల్లు గురించి సహాయం చేయాలనుకున్న మనసున్న వారు తోచిన సాయం చేయగలరని గ్రామపంచాయితీ కార్యదర్శి 7569872407 నెంబర్‌కి ఫోన్, గూగ్ పే నెంబర్‌కు పంపిచాలని తెలిపారు.

## మా సేవలను వినియోగించుకోండి

**-సిబ్బంది**

*ఎల్కతుర్తి, నవంబర్ 3, ప్రభాతవార్త*



మండలంలోని వివిధ గ్రామాల్లోని ప్రజలు ఆపద సమయంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన 108ను సకాలంలో వినియోగించుకోవాలని సిబ్బంది డ్రైవర్లు మండల కేంద్రంలో ప్రజలకు అవగాహణ సదస్సు ఏర్పాటు చేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో కానీ డెలివరీ, యాక్సిడెంట్లు ఏ ఆపదలో ఉన్న తక్షణమే 108కు ఫోన్ చేస్తే వెంటనే మీ ముందు వాహనం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పైలేట్ (డ్రైవర్) ఆరూరి రాజు, కుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వాహనాలను ఆకస్మికంగా తనిఖీ

*చిన్నగూడూరు, నవంబర్ 03, ప్రభాతవార్త*



మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్‌లో వాహనాలను ఆకస్మికంగా ఎస్సై బదావత్ రవి గురువారం తనిఖీ చేశారు. మహబూబాబాద్ నుండి మరిపెడ బంగ్లాకు, ఇతర ప్రాంతాలకు వెళ్లే వాహనాలకు సంబంధించిన పెండింగ్ చలాన్లను డ్రైవింగ్ లైసెన్సు, ఆర్‌సి పేపర్లను తనిఖీ చేశారు. అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రాము, తదితరులు పాల్గొన్నారు.




# పంచాయతీ ఉద్యోగ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

*పర్వతగిరి, నవంబర్ 3, ప్రభాతవార్త*

పంచాయతీ ఉద్యోగ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య డిమాండ్ చేశారు. సిఐటియు మండల శాఖ అధ్యక్షులు నకిరేకంటి రామచందర్ అధ్యక్షతన మండల సమావేశం గురువారం పర్వతగిరి మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య హాజరై మాట్లాడుతూ కార్మిక వర్గం అంతా సంఘటితంగా ఉన్నప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని పోరాటాలకు కార్మికులు ముందుండాలని కోరుతూ రాష్ట్ర అన్ని తరగతుల ఉద్యోగులకు కొత్త పిఆర్సీ ప్రకారం వేతనాలు పెంచి గ్రామ పంచాయతీ ఉద్యోగులకు వేతనాలు పెంచకపోవడం చాలా దారుణమని ఏ శాఖలో



లేకుండా గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు మల్టీ పర్పస్ వర్కర్ అనే పేరుతో తీవ్ర పతి ఒత్తిడి పెంచి మానసిక వేదినకు గురి చేస్తున్నారని ఈ విధానం వలన నైపుణ్యం లేని పని వలన ట్రాక్టర్ నడిపే వాళ్లు ఎలక్ట్రికల్ పనివాళ్లు చనిపోతున్నారని రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం 51 జీవో సవరణ చేయాలని మల్టీ పర్సప్ వర్కర్ విధానం రద్దు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కారోబార్, బిల్ కలెక్టర్లకు ప్రత్యేక హోదా కల్పించాలని, ఎస్కడే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఆదివారం పండుగ సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా రమేష్ మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా ఉండాలపి పిలుపునిచ్చారు. అనంతరం నూతన మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా నకిరేకంటి రామచందర్, ఉపాధ్యక్షులుగా భూక్య సత్యం, ఈదుల వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా ఇస్లావత్ వెంకన్న, సహాయ కార్యదర్శులుగా చిదురు రజిని బాబు, వడ్డె కుమారస్వామి, కోశాధికారి మాలోతు రాము, కమిటీ సభ్యులు బమ్మెర సుధాకర్, చిన్నపెల్లి యాకమ్మ, పసునూరి మహేందర్, చిదురు రవి, మాలోతు బాలు, కందికట్ల రామచందర్, కొయ్యల, ప్రభాకర్, అజ్మీర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండి సైబర్ క్రైమ్‌పై అవగాహన కలిగి ఉండాలి

**పరకాల సీఐ పుల్యాల కిషన్**

*పరకాల, నవంబర్ 3, ప్రభాతవార్త*




విద్యార్థి దశ నుంచే సైబర్ మోసాలను గుర్తించండని పరకాల సిఐ పుల్యాల కిషన్ అన్నారు. గురువారం పరకాల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరకాల పోలీస్‌ల ఆధ్వర్యంలో సైబర్ నేరాలు వాటి దుష్పలితాలు గురించి నిర్వహించిన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ కిషన్ మాట్లాడుతూ సైబర్ నెరస్తుల వలలో చిక్కకుండా ఉండాలంటె ఆపరిచితులకు ఓటిపి నెంబర్ ఇవ్వరాదని, అపరిచితులతో చాటింగ్ చెయ్యరాదని, ఎవ్వరైనా బ్యాంక్ అకౌంట్స్ వివరాలు అడిగినా ఇవ్వరాదని తెలిపారు. విద్యార్థి దశ నుండి సైబర్ చట్టాలు, మోసాలు, సైబర్ సెక్యూరిటీపై అవగాహన కలిగి, ఇంట్లో వారికి, ఇరుగు పొరుగు వారికి వాటి గురించి తెలపాలని అన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైనచో వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1930కి ఫోన్ చేసి సహాయం తీసుకోవాలని సూచించారు. ఎస్ఐ ప్రశాంత్‌బాబు, పోలీస్ సిబ్బంది, కళాశాల లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు బాసటగా ఎన్నారై శ్రీనివాస్

**-విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ**

*మహాముత్తారం, నవంబర్ 3, ప్రభాతవార్త*



మహాముత్తారం మండలం యామన్‌పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బూట్లు, బ్యాగులు, నోట్ బుక్స్‌లను జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యాధికారి ఎం.రాజేందర్ చేతుల మీదుగా విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు. అమెరికాలో ఉన్న ఎన్నారై రణబోతు శ్రీనివాస్ డెమొక్రటిక్ టీచర్స్ పెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి ప్రాతినిధ్యం మేరకు పంపించినట్లు తెలిపారు. చాలా పేదరికంతో కూడుకున్న ప్రాంతం కాబట్టి, ఇలాంటి దాతలు ముందుకు వచ్చి కార్యక్రమాలకు చేయూతనిస్తున్న రణబోతు శ్రీనివాస్‌కు డిఈఓ కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా మరిన్ని ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసి పేద విద్యార్థులకు బాసటగా నిలువాల న్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ రాజేశ్వ ర రావు అధ్యక్షత వహించారు. జెడ్పీటీసీ శారధ, సిఎంఓ కిష్‌న్ రావు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ అనిల్, ఎస్ఎంసి ఛైర్మన్ రజాకర్, వైస్ ఛైర్మన్ తిరుపతి, ఉపాధ్యాయులు, డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి పాల్గొన్నారు.

## బాదిత కుటుంబానికి ఆర్థిక సహాయం

*చెన్నారావుపేట, నవంబర్ 3, ప్రభాతవార్త*

మండలంలోని పాపయ్యపేట గ్రామంలో బాదిత కుటుంబానికి దాతలు గురువారం ఆర్థిక సహాయం అందించారు. గ్రామానికి చెందిన మురహరి కిషోర్ అనే వ్యక్తి ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు నాయిబ్రాహ్మణ మండల కమిటి ఆధ్వర్యంలో బాదిత కుటుంబాన్ని పరామరి ్శంచి తనవంతు సహాయంగా రూపాయలు రెండువేల ఆర్థిక సహాయం అందించారు. పరామర్శించిన వారిలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఎడ్ల మురళి, మండల కమిటీ అధ్యక్షులు సమ్మెట బిక్షపతి, గౌరవ అధ్యక్షుడు ఎడ్ల మల్లయ్య, మండల ఉపాధ్యక్షుడు సూత్రపు సుధాకర్, మండల కార్యదర్శి ఎడ్ల రమేష్, కుమారస్వామి, యాకాంబ్రం తదితరులు ఉన్నారు.

## కుంకుమేశ్వర స్వామికి పూజలు

*పరకాల, నవంబర్ 3, ప్రభాతవార్త*



పరకాల పట్టణంలోని శ్రీ భవానీ కుంకుమేశ్వర స్వామి దేవాలయంలో గురువారం పార్వతి సమేత కుంకుమేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం పురస్కరించుకొని దేవాలయానికి వచ్చిన భక్తులకు పట్టణానికి చెందిన రావలకొలను నర్సింహమూర్తి విజయ దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వామివారికి ఆలయ ప్రధాన పూజారి కోమాళ్లపల్లి నాగభూషణ శర్మ, ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు, ఆధ్వర్యంలో స్వామివారికి మహాన్యాస రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులు అభిషేకాలు అనంతరం స్వామివారికి కార్తీకమాస అన్నపూజ కార్యక్రమం తదుపరి మహాన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అలాగే కార్తీక మాసం ప్రదోష కాలంలో పితృదేవతలకు ధ్వజ స్థంబ ఆకాశ దీపం ఈ నెల రోజులు పెట్టడం జరుగుతుందనీ, కార్తీక మాసం రోజు నిత్య అన్నదానం భక్తులకు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, ప్రసాద్, రాజు, శ్రీధర్, మున్సిపల్ కౌన్సిలర్ చందుపట్ల సుజాత సాయి, తిరుపతిరెడ్డి, నర్సన్న, కొలుగూరి రాజేశ్వర్‌రావు, గుగ్గిళ్ల రాజు, పొడిశెట్టి రామన్న, వంగాల కోటి తదితరులు పాల్గొన్నారు.

## మా భూములకు రక్షణ కల్పించాలి

**-బాధిత రైతుల మొర**

*ములకలపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త :*



మా భూములకు రక్షణ కల్పించాలని మండల పరిధిలోని సీతారాంపురం గ్రామానికి చెందిన కొందరు రైతులు అధికారులను వేడుకున్నారు. గురువారం మండల కేంద్రమైన ములకలపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సర్వేనెంబరు 241/1/2, 241/1/3/4 లో సుమారు 40 ఎకరాల వ్యవసాయ భూమి తమకు వారసత్వంగా వచ్చిందని, ఆ భూమికి సంబంధించి ఏజెన్సీ యాక్ట్‌కు ముందునుంచే రికార్డులన్నీ తమపేరు మీదనే ఉన్నాయని, అయినప్పటికీ అక్రమంగా తమ భూముల్లో చొరబడి గుడిసెలు వేశారని ఆరోపించారు. ఈ విషయమై తాము కోర్టుకు వెళ్లడంతో అనుకూలంగా తీర్పువచ్చిందని, పోలీసులు రక్షణ కల్పించాలని కోర్టు సైతం ఆదేశించిందన్నారు. అధికారులు తక్షణమే స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో షబ్బీర్ అహ్మద్, హాఫీజ్ హహ్మద్, షకీల్ అహ్మద్, రఫీ అహ్మద్‌లు పాల్గొన్నారు.

## ఐస్ లైనుడు రిఫ్రిజిటర్ ప్రారంభం

*మొగుళ్లపల్లి, నవంబర్ 3, ప్రభాతవార్త*

మండలంలోని వేములపల్లి గ్రామంలోని పశువైద్య ఉపకేంద్రంనకు జిల్లా పశువైద్య పశుసంవర్ధక శాఖ నుండి మంజూరైన 225లఅటర్ల సామర్థ్యం గల 'ఐస్ లైనుడు రిఫ్రిజిటర్'ను స్థానిక సర్పంచ్ బెల్లంకొండ మాధవి శ్యామసుందర్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా పశువైద్యాధికారి డా.శ్రీరామ్ మాట్లాడుతూ..రిఫ్రి.ఇటర్ పశువైద్య కేంద్రంలో అందుబాటులోకి రావడం ద్వారా పశువుల వ్యాక్సిన్ కోసం జిల్లా కేంద్రంకి వెళ్లకుండా రైతులకు సులభతరం అయ్యిందన్నారు. రిఫ్రిజిటరన పశువైద్య కేంద్రానికి కేటాయించినందుకు జిల్లా అధికారులకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సిబ్బంది వెంకటేష్, జీవిఓ రాజన్న, శ్రీనివాస్, రైతులు రామచంద్రా రెడ్డి, బుచ్చి నరసింహ రెడ్డి, సమ్మిరెడ్డి, రహీం, గట్టుస్వామి, స్వామి తదితరులు పాల్గొన్నారు.



## లింగాపురంలో కాల్వ నిర్మాణ పనులు ప్రారంభం

*చెన్నారావుపేట, నవంబర్ 3, ప్రభాతవార్త*

మండలంలోని లింగాపురం గ్రామంలో వరద కాల్వ నిర్మాణ పనులు గురువారం ప్రారంభమయ్యాయి. గ్రామం నుండి మేగ్యతండా వరకు జిల్లా పరిషత్ నిధుల ద్వారా మంజూరి అయిన రూపాయలు 3లక్షతో చేపట్టే పనులను జడ్పిటిసి బానోతు పత్తినాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ రానున్న రోజుల్లో గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. ప్రభుత్వం అందించే పథకాలను ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తప్పెట రమేష్, ఎంపిటిసి పసునూటి రమేష్, మేర్గు యాకయ్య, అజ్మీర శ్రీను, టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు తప్పెట రాజేందర్, భద్రయ్య, అజ్మీర శివ, భద్రు, రవి, నవీన్, నంద్య తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధిహామి కూలీలకు కూలి భీమా ప్రవేశపెట్టాలి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

రైతు భీమా మాదిరిగా ఉపాధిహామి కూలీలకు కూలీ భీమా ప్రవేశపెట్టాలని గ్రామాలలో కూలీలకు పనులు కల్పించి, పెండింగ్ తనాలు వెంటనే చెల్లించాలని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ అన్నారు. మండలంలోని గ్రామాలలో ఉపాధిహామి కూలీలకు వెంటనే పనులు కల్పించి, గత మూడు నెలల క్రితం చేసిన పనులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని, రైతు బీమా మాదిరిగా ఉపాధిహామి కూలీలకు కూలీ భీమా సౌకర్యం కల్పించాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం డిబిఎఫ్ ఆధ్వర్యంలో కూలీలకు పనులు కల్పించాలని పెండింగ్ వేతనాలను చెల్లించాలని ఆత్మకూరు ఎంపిడివో శ్రీనివాస్‌రెడ్డికి కూలీలతో కలిసి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ రెక్కలకష్టంపై ఆధారపడే కుటుంబాలకు వలసలను నివారించడానికి ఉన్న ఊళ్లో పని కల్పించాలనే ఉద్దేశంతో యూపీఏ ప్రభుత్వం ఉపాధి హామి చట్టాన్ని తీసుకువస్తే, నేడు చట్టాన్ని అడుగడుగున ఉల్లంఘిస్తూ కూలీలకు పనులను కల్పించకుండా చేయడం సరైంది కాదని అన్నారు. మండలంలోని నాగయ్యపల్లి గ్రామానికి చెందిన కూలీలకు గత మూడు నెలల క్రితం చేసిన పనులకు నేటికి కూలీ డబ్బులు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక సంవత్సరంలో వంద రోజుల నుండి రెండు వందల రోజులకు పనిదినాలను పెంచాలని, 257 రూపాయల వేతనాన్ని 600 రూపాయలకు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిలువేరు బిక్షపతి, జిల్లా అధ్యక్షులు మాదాసి సురేష్, జిల్లా కార్యదర్శి సిలువేరు వనశ్రీ, అక్కంపేట గ్రామ మాజీ సర్పంచ్ మాదాసి కుమారస్వామి, పోషయ్య, ఎలీశా, స్వప్న, కరుణ, సూరయ్య, చేరాలు, మంజుల, పెద్ద ఎత్తున వివిధ గ్రామాల ఉపాధిహామి కూలీలు పాల్గొన్నారు.



## విద్యార్థుల సామర్థ్యంపెంచేందుకే తొలిమెట్టు కార్యక్రమం

శాయంపేట, నవంబరు3, ప్రభాతవార్త:



శాయంపేట మండలంలో ఎఫ్‌ఎల్‌ఎన్ ప్రధానోపాధ్యాయుల రివ్యూ మీటింగ్‌లో పాఠశాలల్లో విద్యార్థుల సామర్థ్యాలను పెంచే విధంగా తొలిమెట్టు కార్యక్రమాన్ని అమలుచేయాలని, విద్యార్థుల అభ్యసన స్థాయిని పెంచడానికి తగిన పాఠ్యప్రణాళికతో ముందుకు వెళ్లాలని ఐఈ అండ్ సీవో రాధా పిలుపునిచ్చారు. శాయంపేట మండల జడ్పీహెచ్‌ఎస్ శాయంపేటలో ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈసందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ఎస్.రమాదేవి మాట్లాడుతూ అర్థవంతమైన అభ్యసనతోపాటు పిల్లల హాజరుశాతాన్ని పెంచడానికి తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని సూచించారు. కార్యక్రమంలో ఎఫ్‌ఎల్‌ఎన్ నోడల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, స్కూల్‌కాంప్లెక్స్ హెచ్‌ఎం అనురాధ, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం రవీందర్, ఆర్‌పీ సంధ్య, ఆర్‌పీ శ్రీధర్ పాల్గొన్నారు.

## బాయ్స్‌హాస్టల్ నూతన వసతి గృహ సంయుక్త సంచాలకులుగా మధుకర్‌రావు

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు3, ప్రభాతవార్త:



కేయూ డాక్టర్ బీఆర్.అంబేద్కర్ బాయ్స్ హాస్టల్ నూతన వసతి గృహ సంయుక్త సంచాలకులుగా విశ్వవిద్యాలయ బయో కెమిస్ట్రీ విభాగం ఒప్పంద అధ్యాపకులు డాక్టర్ కె.మధుకర్‌రావును నియమిస్తు రిజిస్ట్రార్ ఆచార్య బి.వెంకట్రామరెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. డాక్టర్ మధుకర్‌రావు 2013వ సంవత్సరంలో బయో కెమిస్ట్రీ విభాగంలో ఒప్పంద అధ్యాపకులుగా ప్రవేశించారు. డాక్టర్ మధుకర్‌రావు ప్రస్తుత సంయుక్త సంచాలకులు డాక్టర్ డి.రమేష్ నుంచి బాధ్యతలు స్వీకరిస్తారు. పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ మధుకర్‌రావును అభినందించారు.

## కేఎల్‌రెడ్డికి ఎర్రబెల్లి సంతాపం

ప్రభాతవార్త ప్రతినిధి - హన్మకొండ:

సీనియర్ జర్నలిస్టు కంచర్ల లక్ష్మారెడ్డి(కేఎల్‌రెడ్డి 91) మృతిచెందడం పట్ల రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎ ర్రబెల్లి దయాకర్‌రావు సంతాపం ప్రకటించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన కేఎల్‌రెడ్డి జర్నలిస్టుగా ఎక్కువ కాలం వరంగల్‌లోనే గడిపారన్నారు. నిరాడంబర జీవితాన్ని గడుపుతూ పత్రికా రంగానికి ఆయన అందించిన సేవలకు అతనితో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు మంత్రి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

చెన్నారావుపేట, నవంబర్ 3, ప్రభాతవార్త




ఎంసిపిఐయు ఐదవ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల నాయకుడు జన్ను రమేష్ అన్నారు. ఎంసిపిఐయు జాతీయ మహాసభలు ఈ నెల 12 నుండి 15 వరకు బీహార్ రాష్ట్రంలోని ముజోఫర్ నగరంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబందించిన కరపత్రాలను మండల కేంద్రం చెన్నారావుపేటలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంసిపిఐయు ఎల్లప్పుడు పేద ప్రజల పక్షాన ఉంటుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభించే ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. జాతీయ మహాసభల్లో పలు అంశాలపై తీర్మాణం చేస్తున్నందున కార్యకర్తలు, నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. ఈ సమావేశంలో ముర్రి శ్రీను, రాజిరెడ్డి, బుజ్జమ్మ, శేఖర్, సాంబయ్య, అచ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నూతన టెక్నాలజిపై పట్టు సాధించాలి

చెన్నారావుపేట, నవంబర్ 3, ప్రభాతవార్త




కళాశాలకు వచ్చే విద్యార్థులంతా నూతన టెక్నాలజీపై పట్టు సాధించేందుకు కృషి చేయాలని వాగ్దేవి కళాశాల డైరెక్టర్ డా.వాహినిదేవి అన్నారు. స్థానిక ముగ్దుంపురంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరంలో ప్రవేశం పొందిన విద్యార్థులకు గురువారం ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రెసిడెంట్ నర్సింహారెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంజనీరింగ్ చదవడం అంత ఆశామాషి కాదన్నారు. రోజు రోజుకు విద్యా ప్రమాణాలు పెంచుకొని లక్ష్యాల వైపు అడుగులు వేయాలన్నారు. చదువుతో పాటు సాంస్కృతిక క్రీడా రంగాల్లో రాణిస్తూ నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. అన్ని రంగాల్లో ప్రతిభ చాటితేనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. ఇలాంటి అవకాశాలను విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, డాక్టర్ పున్నం చందర్, హమీద్‌పాషా, మనోజ్‌కుమార్, రజినీకుమార్, జవహార్, సందాని, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# హన్మకొండ వార్త

## ధరణి సమస్యలు పరిష్కరించాలి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ





దరణి సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి తీగల సాగర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం(ఏఐకేఎస్) హన్మకొండ నూతన కమిటీ ఎన్నిక అధ్యక్ష కార్యదర్శులుగా ముమ్మిడి శ్రీకాంత్, ఎమ్.చుక్కయ్యలను ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులు దరణి వల్ల తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం తెలంగాణ రైతు సంఘం (ఏఐకేఎస్) హన్మకొండ జిల్లా నూతన కమిటీని 21మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి తీగల సాగర్‌ను ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా ముమ్మిడి శ్రీకాంత్ ఉపాధ్యక్షులుగా బండి పర్వతాలు, జుర్రు సంపత్, రాజన్న, సర్కార్, జిల్లా ప్రధా కార్యదర్శిగా ఎమ్.చుక్క, సహాయ కార్యదర్శులుగా సంటి రవి, మేకిరి మోహన్‌రావు, కోశాధికారిగా బొల్లమ్ సాంబరాజు, జిల్లా కమిటీ సభ్యులుగా గుండెకారి మహేందర్, మడిగే నాగరాజు, కూస చిరంజీవి, హాసినా, నారాయణరెడ్డి, పాములపర్తి శ్రీనివాస్, కొయ్యడ సుమన్, సురమ్ నరేందర్‌రెడ్డి, ఉచిత స్వరూప, మాసం స్వరూప, బి.శారద, అల్లి సుమలత, రాములు భాగ్యలక్ష్మి, తాళ్ల శ్రీనివాస్, వెనుకంటి వీరస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## న్యూఫార్మసీ నూతన వసతి గృహ సంయుక్త సంచాలకులుగా సంగీత్‌కుమార్

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు3, ప్రభాతవార్త:



కేయూ విద్యారణ్య హాస్టల్(న్యూ ఫార్మసీ) నూతన వసతి గృహ సంయుక్త సంచాలకులుగా విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాల ఒప్పంద అధ్యాపకులు డాక్టర్ ఎం.సంగీత్‌కుమార్‌ను నియమిస్తు రిజిస్ట్రార్ ఆచార్య బి.వెంకట్రామరెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. డాక్టర్ సంగీత్‌కుమార్ 2011వ సంవత్సరంలో ఫార్మసీ విభాగంలో ఒప్పంద అధ్యాపకులుగా ప్రవేశించారు. డాక్టర్ ఎం.సంగీత్‌కుమార్ ప్రస్తుత సంయుక్త సంచాలకులు డాక్టర్ బి.నాగరాజ్ నుంచి బాధ్యతలు స్వీకరిస్తారు. పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ ఎం.సంగీత్‌కుమార్‌ను అభినందించారు.

## బాదితులకు మందుల కిట్ల పంపిణి

చెన్నారావుపేట, నవంబర్ 3, ప్రభాతవార్త



మండలంలోని పాపయ్యపేట గ్రామంలో పలువురు బాదితులకు మందుల కిట్లను గురువారం పంపిణి చేశారు. వివిధ రకాల వ్యాదులతో బాదపడుతున్న వారికి ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ వారి ఆధ్వర్యంలో ఎన్‌సీడీ మందుల కిట్లు మంజూరి అయ్యాయి. అట్టి మందుల కిట్లను స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ ఉప్పరి లక్ష్మీ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఎంతో కృషి చేస్తుందన్నారు. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి డబ్బులు ఖర్చు చేసుకునేకంటే ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులను వినియోగించుకోవాలన్నారు. సకాలంలో మందులు వేసుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మేడి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి శ్యామ్, సొసైటి డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, కోఆప్షన్ సభ్యుడు బానోతు దేవ్‌సింగ్, ఏఎన్‌ఎం కాంతి, సరిత, బర్ల యాకయ్య, లింగాల సారంగం, టిఆర్‌ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బుర్ర సుదర్శన్, ఎస్‌ఎంసి చైర్మన్ జాటోతు యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

# నకిలీ వరి విత్తనాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

నర్సంపేట, నవంబర్ 3, (ప్రభాతవార్త)

నకిలీ వరి విత్తనాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు డిమాండ్ చేశారు. గురువారం నర్సంపేటలోని ఏడిఏ కార్యాలయం నందు మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం నర్సంపేట సబ్ డివిజన్లో వందలాది ఎకరాల్లో 1262వ రకం వరి విత్తనాలు సాగు చేసిన రైతాంగం నాణ్యత లోపం వల్ల నకిలీ విత్తనాలతో రైతాంగానికి తీవ్ర నష్టం జరిగిందని ఆరుగాలం కష్టపడి పెట్టుబడులు పెట్టి వరి పంట సాగు చేస్తే ఒకవైపు చీడపీడలతో మరోవైపు నకిలీ విత్తనాలతో పంటలు నష్టపోవడం వల్ల రైతాంగం తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. నకిలీ విత్తనాల బెడద లేకుండా పర్యవేక్షించాల్సిన వ్యవసాయ అధికారులు చూసిచూడనట్లు వ్యవహరించడం వల్ల యదేచ్ఛగా విత్తన కంపెనీలు, విత్తన డీలర్లు కుమ్మక్కయి రైతన్నలను నిలువున ముంచేస్తున్నారని ఇప్పటికైనా నకిలీ విత్తనాలను సరఫరా చేసిన విత్తన కంపెనీలపై చట్టరిత్య చర్యలు తీసుకొని నష్టపోయిన ప్రతి రైతన్నకు ఎకరాకు 50వేల రూపాయల నష్టపరిహారం అందించాలని, రాబోయే రోజులలో నకిలీ విత్తనాల బెడద లేకుండా వ్యవసాయ అధికారులు, విత్తన కంపెనీలపై పర్యవేక్షణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోరబోయిన కుమారస్వామి, జిల్లా సహాయకార్యదర్శి చల్ల నర్సి రెడ్డి, బీరం శ్రీనివాస్, రైతు సంఘం నాయకులు ఇస్లావత్ రవి, వేములపల్లి ఓదేలు, పిండి రాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నమిన్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

నర్సంపేట, నవంబర్ 3, (ప్రభాతవార్త)



ఈ నెల 8, 9 తారీకులలో మహబూబాబాద్ పట్టణంలో జరిగే భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతగిరి రవి అన్నారు. నేడు పట్టణంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయం ముందు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ద్వారా సిఐటియు నాయకత్వంలో నిర్మాణరంగ కార్మికులకు కేంద్ర సమగ్ర చట్టం సాధించబడిందని నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడి ప్రభుత్వం సంక్షేమ చట్టాల్ని కార్మిక చట్టాల్ని కాలరాస్తుందని ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కేంద్ర కార్మిక చట్టాల్ని నాలుగు లేబర్ కోడ్‌లుగా తీసువచ్చిందని ఈ కారణంగా కార్మికుల సంక్షేమం పని గంటలు ఆరోగ్య భద్రత పని భద్రత ప్రమాదంలో పడ్డాయని ఈ నిర్ణయాలని బడా గుత్తా పెట్టుబడి దారుల కోసం మోడి ప్రభుత్వం సాగిలపడి పనిచేస్తుందని విమర్శించారు. ఈ మహాసభల సందర్భంగా కార్మిక చట్టాల్ని రక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. సిఐటియు పట్టణ కార్యదర్శి గుజ్జుల వెంకన్న, భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు జిలకర సారంగం, ఉపాధ్యక్షులు దేవండ్ల రాంబాబు, రాయపురం రమేష్, కార్యదర్శి లక్క సాయిబాబు, సహాయక కార్యదర్శి దేవాండ్ల వెంకటేశ్వర్లు, కోశాధికారి కందికొండ రాజు, సదానందం, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

నర్సంపేట, నవంబర్ 3, (ప్రభాతవార్త)



మండలంలోని మహేశ్వరం గ్రామంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు, నర్సంపేట మండల ఎంపిపి మోతె కళ పద్మనాభరెడ్డి, యువనాయకుడు పిన్నింటి దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన ఎల్లబోంద స్వామి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు చేరాల గోవర్దన్, వార్డు సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వాహనాల బహిరంగ వేలం

నర్సంపేట, నవంబర్ 3, (ప్రభాతవార్త)

నేడు జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి వరంగల్ రూరల్ లక్ష్మీనాయక్ సమక్షంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ నర్సంపేటలో వివిధ కేసుల్లో పట్టుబడిన 35 వాహనముల బహిరంగ సభ నిర్వహించబడుతుంది. కావున ఈ వేలంలో పాల్గొనదలచిన వారు ఆధార్, జిరాక్స్ కాపీలతో ప్రొహిబీషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ నర్సంపేటలో 9గంటలకు హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు.

## ఎంసిపిఐ(యు) ఐదవ జాతీయ మహాసభలు విజయవంతం చేయాలి

నర్సంపేట, నవంబర్ 3, (ప్రభాతవార్త)



ఎంసిపిఐ(యు) పార్టీ అఖిల భారత ఐదవ మహాసభలు బీహార్ రాష్ట్రం ముజఫర్‌పూర్‌లో మహ్మద్‌గౌస్‌నగర్, తాండ్రకుమార్‌హాల్‌లో 14 రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తూ 4000 మంది ప్రతినిధులు హాజరు అవుతున్నారని ఈ మహాసభలను విజయవంతం చేయాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహాసభల జయప్రదం కోరుతూ ముద్రించిన ప్రచార కరపత్రాలను నర్సంపేటలోని ఓంకార్ భవన్‌లో ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ రాజాసాహెబ్, కుసుంబ బాబూరావు, నాగెల్లి కొమురయ్య, వంగల రాగసుధ, కొత్తకొండ రాజమౌళి, సింగతి మల్లికార్జున్, జన్ను రమేష్, కలకోట్ల యాదగిరి, కేతిరి సదానందం, గటికె జమున గీసపాక కొమురయ్య, దామ సాంబయ్య, మార్త నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల ఆధ్వర్యంలో సీమంతము

నల్లబెల్లి, నవంబర్ 3, (ప్రభాతవార్త)



మండలంలోని లెంకాలపల్లి గొల్లపల్లిలో నల్లబెల్లి సెక్టార్ మీటింగ్‌లో భాగంగా అంగన్వాడీ టీచర్ ఆకుల సునీత అధ్యక్షతన అంగన్వాడీ టీచర్లు, అంగన్వాడి లబ్ధిదారులైన గర్భిణీ స్త్రీ ముసుకు స్వప్నకు సీమంతం చేశారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రైతు సంఘం నాయకులు మేకల సాంబయ్య, వార్డు మెంబర్ మామిళ్ల చిన్న ఐలయ్య, ఇమ్మడి కుమారస్వామి, మామిండ్ల ఓదెలు, ప్రత్యేక ఆహ్వానితులుగా ఐసిడిఎస్ నల్లబెల్లి సెక్టార్ సూపర్వైజర్ కొత్తపెల్లి ఝాన్సీ హాజరైనారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సూపర్వైజర్ ఝాన్సీ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. బిడ్డ ఎదుగుదలకు మన పూర్వీకులు రుచికరమైన పిండి వంటలతో గర్భిణీలకు సీమంతం జరిపించి ఆరోగ్యవంతమైన బిడ్డను సంతానం అందించే విధంగా నడుచుకునే వారన్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఇస్తున్న పోషకాహారంతో పాటు కాయగూరలు ఆకుకూరలు, పళ్ళు ఎక్కువగా గర్భిణీ తీసుకోవాలని అదనం ఆహారం తీసుకున్నప్పుడే బిడ్డ ఎదుగుదల సక్రమంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సెక్టార్ అధ్యక్షురాలు సట్ల సునీత, పిన్నింటి రజిత, ఇంగె పూల బాయి, సుజాత, ధనలక్ష్మి, నిర్మల, శ్రీలత, పర్వీన్, సుల్తానా, పద్మ, సువర్ణ, భాగ్యలక్ష్మి తదితర అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న కేసిఆర్ డ్రామ కంపెని

నల్లబెల్లి, నవంబర్ 3, (ప్రభాతవార్త)



మునుగోడులో కేసిఆర్ డ్రామా కంపెనీలోని సభ్యులు విచ్చలవిడిగా మద్యం డబ్బులు పంపిణీ చేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని బిజెపి మండల అధ్యక్షుడు రేవూరు నరసింహారెడ్డి అన్నారు. గురువారం నల్లబెల్లి బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్లో తల లేని కేసిఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యవాదులు బిజెపి కార్యకర్తలు అడ్డుకునే ప్రయత్నం చేస్తే వారిపై విచక్షణ రహితంగా ఓటమి భయంతో దాడులు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో పోలీసులు అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్నారని అన్నారు. స్థానికేతరులు అనేక మంది మద్యం డబ్బులు పంపిణీ చేస్తున్న క్రమంలో పోలీసులు ఉత్సావ విగ్రహాలు చోద్యం చేస్తున్నారన్నారు. అధికారులుగా విధులు నిర్వహించడంలో అక్కడున్న పోలీసులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు బొట్ల పవన్, వల్లె రమేష్, ఉపాధ్యక్షులు మామిళ్ల ఐలయ్య, వేముల రాజు, బిజెవైఎం మండల అధ్యక్షుడు పరిపాటి సాయికిరణ్, ఎస్సీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కొయ్యడ, కుమారస్వామి, ఓబీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి నాన్నబోయిన రాజ్‌కుమార్, నల్లబెల్లి బూత్ అధ్యక్షులు గాజుల గణేష , బిట్ల సారంగం, నానబోయిన సాంబయ్య, సంకినేని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బజ్జుతండాలో బీపీ, షుగర్ కిట్ల పంపిణి

నల్లబెల్లి, నవంబర్ 3, (ప్రభాతవార్త)



మండలంలోని బజ్జుతండా గ్రామంలో సర్పంచ్ జాటోతు పద్మ ఆధ్వర్యంలో ఎన్‌సీడీ(బీపీ, షుగర్) కిట్లను పంపిణీ చేశారు. గురువారం గ్రామపంచాయతీలో బాలల పరిరక్షణ కమిటీ బ్రోచర్స్ విడుదల చేసి ఆరోగ్యం, పారిశుద్ధ్యం సంబంధించిన అంశాలపై గ్రామపంచాయతీ కార్యాలయంలో మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి సర్పంచ్ జాటోతు పద్మ, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, ఏఎన్ఎం సుమలత, శిరీష, ఆశా వర్కర్ శోభ, శ్రీలత, అంగన్వాడీ టీచర్స్ హేమలత, విమల, గ్రామ కమిటీ మెంబర్ ప్రజలు పాల్గొన్నారు.

# బంజరుపల్లి పాఠశాలలో విద్యార్థులకు డిజిటల్ బోధన

## టీవీని సమకూర్చిన ఉపాధ్యాయులు

### ఉపాధ్యాయులను అభినందించిన ఎఈఓ

*ములుగు, నవంబర్ 3, ప్రభాతవార్త :*

పాఠశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచి విద్యార్థులకు డిజిటల్ బోధనకు చేస్తున్న బంజరుపల్లి పాఠశాల ఉపాధ్యాయులు అభినందనీయులని మండల విద్యాశాఖ అధికారి సామల శ్రీనివాస్ అన్నారు. ములుగు మండలంలోని బంజరుపల్లి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సానికొమ్ము వెంకటేశ్వర్ రెడి ్డ ఆధ్వర్యంలో టెలివిజన్‌ను పాఠశాలకు సమకూర్చి విద్యార్థులకు డిజిటల్ బోధనకు గాను గురువారం డిజిటల్ క్లాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తరగతులవారిగా వర్క్ షీట్ల పుస్తకాలను అందజేశారు. గ్రామ సర్పంచ్ కంకణాల రమ రఘుపతి, ఎస్ఎంసి చైర్మన్ సారయ్య, ఉపసర్పంచ్ బల్గూరి ఐలమ్మలు హాజరైన ఈ కార్యక్రమంలో ఎంఈఓ సామల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. శాస్త్ర సాంకేతికతను విద్యారంగలో వినియోగించుకొని విద్యార్థులకు ఉత్తమ బోధన చేయాలని సంకల్పించిన ఉపాధ్యాయులు పలువురికి ఆదర్శమూర్తులని ఆయన తెలిపారు. కరోనా మహమ్మారి వలన రెండు సంవత్స రాలు విద్యార్థులు నష్టపోయారని తెలిపారు. విద్యార్థులలో అభ్యసన సామార్థ్యాలు సాధించే దిశలో ప్రభుత్వం తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఆయన అన్నారు. విద్యార్థుల్లో ఆశించిన సామార్థ్యాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధన చేయాలని ఎంఈఓ తెలిపారు. గ్రామ సర్పంచ్ కంకణాల రమ రఘుపతి మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ స్వంత ఖర్చుతో పాఠశాలకు టెలివిజన్ సమకూర్చడం అభినందనీయమని అన్నారు. ప్రధానోపాధ్యాయులు సానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఆసక్తికరంగా బోధించడంలో టెలివిజన్ ఉపయోగపడుతుందని, విన్నదానికంటే చూడటం వలన పిల్లలకు బాగా గుర్తుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు మర్రిపల్లి శ్రీలత, ఎస్ఎంసి సభ్యులు తప్పట్ల గణపతి, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, వార్డు సభ్యులు అన్నపూర్ణ, సది, రమేష్, అంగన్‌వాడీ టీచర్ భవానీ, ఎఎన్ఎం సావిత్రి, ఆశావర్కర్ మంజుల, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## చల్వాయిలో పూర్వ విద్యార్థుల దాతృత్వం

### విద్యార్థులకు డ్యూయల్ బెంచీల అందజేత

*ములుగు, నవంబర్ 3, ప్రభాతవార్త :*

గోవిందరావుపేట మండలంలోని చల్వాయి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1985-86 విద్యా సంవత్స రంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు చల్వాయి ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థులకు రూ. 50 వేలు విలువ చేసే డ్యూయల్ బెంచీలను అందజేసి తమ దాతృత ్వం చాటుకున్నారు. పూర్వ విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు కుంజ రాజేశ్వర్ రావు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. పూర్వ విద్యార్థులు వల్లభనేని శ్రీనివాస్, పానుగంటి రమాదేవిలను శాలువాలతో సనా ్మనించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉప్పుతల ప్రసాద్, మొలుగూరి రమేష్, చల్లగురుగుల మల్లయ్య, దామరాజు సమ్మయ్య, బూతు్కారి శ్యామ్ సుందర్ రెడ్డి, రాయబారపు దీప్తి, పూర్వ విద్యార్థులు గాదె సరోజన, చల్లా నాగలక్ష్మి, వీరమాచినేని లక్ష్మి, రేండ్ల శ్రీనివాస్, గాదం రాజ్ కుమార్, నాం రవీందర్, కుమ్మరికుంట్ల రాజన్న, భూక్య సోమా, దేవరపల్లి మల్లారెడ్డి, అన్నమల్ల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.




## జడ్పీ చైర్మన్ కోలుకోవాలని పూజలు

### జడ్పీ చైర్మన్ పై దాడి చేయడం హేయమైన చర్య

### డిసిసిబి డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మన్ మాడ్గుల రమేష్

*వెంకటాపూర్, నవంబర్ 3, ప్రభాతవార్త :*

ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ త్వరగా కోలుకోవాలని వరంగల్ జిల్లా డిసిసిబి డైరెక్టర్, నర్సాపూర్ పీఏసీఎస్ చైర్మన్ మాడ్గుల రమేష్ ఆధ్వర్యంలో నర్సాపూర్ గ్రామంలోని భక్తాంజనేయ దేవస్థానంలో గురువారం పూజలు నిర్వహించారు. మునుగోడులో శాంతియుతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో టిఆర్ఎస్ గెలుపు ఖాయమని ఓర్వలేకనే బిజెపి నాయకులు దాడి చేశారని ఆయన ఆవేదన చెందారు. గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జడ్పీ చైర్మన్ త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని కోరుతూ కార్తీకమాస పర్వదినాన తెరాస గ్రామ కమిటీ అధ్యక్షులు సూత్రపు కర్ణాకర్ అధ్యక్షతన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జానపట్ల సంపత్, ఎసీ ్స సెల్ మండల అధ్యక్షులు వాసాల భద్రయ్య, గ్రామ కమిటి ప్రధాన కార్యదర్శి బోడ శ్రీనివాస్, వార్డు సభ్యులు గాజుల సాంబయ్య, టిఆర్ఎస్ నాయకులు బండారు సురేష్, ఇజ్జగిరి గోపాల్, లావుడియా సమ్మయ్య, గాజుల నాని పాల్గొన్నారు.



## సదాసీదాగా

## మండల సర్వ సభ్య సమావేశం

### అధికారుల గైర్హాజర్‌పై ప్రజా ప్రతినిధుల అసహనం

### గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

### జెడ్పి కో ఆప్షన్, ఎంపీపీ

*ఏటూర్‌నాగారం, నవంబర్ 3, ప్రభాతవార్త:*

సదాసీదాగా మండల సర్వ సభ్య సమావేశం గురువారం నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వ సభ్య సమావేశం ఎంపీపీ అంతటి విజయ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి మండలంలోని వివిధ శాఖల అధికారులు పూర్తి స్థాయిలో హాజరు కావాల్సి వున్నా హాజరు కాకపోవడంతో ప్రజా ప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు. ప్రతి సారి అధికారులు తీరు ఇదే విధంగా ఉంటుందని అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం మాట్లాడుతూ అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేసి గ్రామాల అభివృద్ధికి పాటు పడాలని అన్నారు. ఎంపీపీ అంతటి విజయ మాట్లాడుతూ గోదావరి వరదల అనంతరం గ్రామాలలో జ్వరాలు ప్రబలుతున్నాయని, వైద్యాధికారులు గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఇటీవల వరదలు సంభవించిన వరదలకు వరద బాధితులకు పూర్తి స్థాయిలో నష్ట పరిహారం అందించలేదని, సమావేశానికి హాజరైన రెవెన్యూ శాఖ సీనియర్ అసిస్టెంట్ సరళను ప్రశ్నించగా వరద బాధితుల జాబితా తయారు చేసి తహసీల్దార్ ప్రభుత్వానికి పంపించడం జరిగిందని ఆమె అన్నారు. అంనంతరం చల్పాక ఎంపీటీసీ కోట నర్సిం హులు మాట్లాడుతూ రొయ్యూరు, చల్పాక గ్రామాలలో వైద్యశాఖ ఆధ్వర్యంలో నిర్మించే భవన నిర్మాణ పనులు పూర్తి చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన ఆరోపించారు. సమావేశానికి హాజరైన మండల వ్యవసాయ శాఖ అధికారి వేణుగోపాల్ మాట్లాడుతూ మండలంలోని 3816 మంది రైతులకు రైతు భీమా చేయించడం జరిగిందని సమావేశంలో తెలిపారు. అనంతరం ఈజీఎస్ ఏపీవో అంకుశ్ మాట్లాడుతూ మండలంలో ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు 2.31 లక్షల పని దినాలు కూలీలకు కల్పించి రూ. 5.32 కోట్ల వేతనాలు చెల్లించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీవో కుమార్, ఏఇఇ మోహన్, కొండ సమ్మయ్య, ఎంపిటీలు అల్లి సుమలత, శ్రీనివాస్,గుడ్ల శ్రీలత దేవేందర్, ఎంపీటీసీ కోట నర్సిం హులు, జాడి లక్ష్మీనారాయణ, భరత్, సర్పంచ్ దొడ్డ కృష్ణ, వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.





# ములుగు వార్త

## ములుగు జిల్లాలో మొదలైన వరి కోతలు

*ములుగు, నవంబర్ 3, ప్రభాతవార్త :*

ములుగు జిల్లాలోని వివిధ మండలాలలో వరి కోతలు



ప్రారంభమయ్యాయి. గత వారం రోజులుగా ఆకసాయి పంట పొలాలు కోతలకు రావడంతో రైతులు వరి పంట నూర్పిడి పనుల్లో బిజీ అయ్యారు. జిల్లాలో ప్రధానమైన పంట వరి కావడంతో రైతులు ఎక్కువ శాతం వరిని సాగు చేస్తారు. ఖరీఫ్ సీజన్‌లో కుంటలు, ఆకసాయి పొలాల్లో రైతులు స్వల్పకాలిక వంగడాలను సాగు చేస్తారు. ఈ పంటలు దీపావళి పండుగ నాటికి కోతలకు వస్తాయి. దీనితో జిల్లాలో రైతులు వరికోత మిషన్‌లతో వరి కోతలను ముమ్మరం చేశారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

### ఎస్సై ఎస్.కె తాజొద్దిన్

*వెంకటాపూర్, నవంబర్ 4, ప్రభాతవార్త :*

పర్యావరణాన్ని పరిరక్షిరంచుకోవాల్సి న బాధ్యత మనందరి పైన ఉందని ఎస్సై ఎస్.కె తాజొద్దిన్ అన్నారు. వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుర్రంపేటలో గురువారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవులు రోజు రోజుకు అంతరించిపోతున్నాయని ఆయన అన్నారు. ఫలితంగా పర్యావరణం కలుషితమవుతుందని, వాతావరణం వేడెక్కిపోతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ పాక సదానందం, గుర్రం సర్పంచ్ మార్క శ్వేత రవి, సుబ్బక్కపల్లి సర్పంచ్ సుమన్, గ్రామ పంచాయతీ సిబ్బంది, మధు స్వామి, కె. రాజేందర్, సారంగపాణి, రాజబాబు, బాలు, శ్రీనివాస్, ఎంపీటీసీ శీలాబాయి తదితరులు పాల్గొన్నారు.

## 9న క్యాంపు కార్యాలయంలో జడ్పీ చైర్మన్

**ములుగు, నవంబర్ 3, ప్రభాతవార్త :** ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ ఈ నెల 9న ములుగు క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని ఆ పార్టీ వర్గాలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో బిజెపి గుండాల దాడిలో గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నందున ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయిన వెంటనే ములుగు నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలను కలిసేందుకు ఉదయం 10 గంటల నుండి జడ్పీ కార్యాలయంలో అందుబాటులో ఉంటారని తెలిపారు.

## వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించాలి



**స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు3, ప్రభాతవార్త:** వినియోగదారులు విద్యుత్‌శాఖకు సహకరించి ప్రోత్సాహం కల్పించాలని విద్యుత్ శాఖ సీజీఎం, నోడల్ ఆఫీసర్ సదర్‌లాల్, డీఈఈ హుస్సేన్‌నాయక్ కోరారు. ఆర్‌ఈసీ ఫార్మేషన్ డే సందర్భంగా గురువారం డివిజన్‌కేంద్రంలోని విద్యుత్ సబ్‌డివిజన్ కేంద్రంలో విద్యుత్ వినియోగదారులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో నోడల్ ఆఫీసర్, డీఈఈలు కస్టమర్లకు సంబంధించిన విద్యుత్ సమస్యలను పరిష్కరించారు. తక్కువ బిల్లు రావడానికి విద్యుత్ ఉపయోగించే పద్ధతిపై అవగాహన కల్పించారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఆటోమెటిక్ స్టార్టర్లు తొలగించి వాటిస్థానే విద్యుత్ కెపాసిటర్ ఏర్పాటు వలన కలిగే లాభాల గురించి విద్యుత్ బిల్లులు ఎక్కువగా రావడానికి కారణాలను కస్టమర్లు అడుగగా వారికి కారణాలను వివరించారు. అనంతరం నోడల్ అధికారి సదర్‌లాల్, డీఈఈ హుస్సేన్‌నాయక్ మాట్లాడుతూ వినియోగదారులు తమ ఏరియాలో ఉన్నటువంటి ట్రాన్స్‌ఫార్మర్ సర్వీసు అయిపోతే దానిని తీసివేసి కొత్త ట్రాన్స్‌ఫార్మర్ వేయాలని అడిగే హక్కు ఉంటుందన్నారు. లో ఓల్టేజీ గురించి స్థానిక సబ్‌డివిజన్ కార్యాలయంలో ఫిర్యాదు చేసే వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. కస్టమర్ల సౌలభ్యం కొరకు త్వరలో ఫిర్యాదుల బాక్స్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఏడీఈ జి.సత్యనారాయణ, పాలకుర్తి ఏడీఈ బి.శ్రీధర్, ఏఈలు పులి చంద్రమోమన్, రమేష్, విద్యుత్‌సిబ్బంది పాల్గొన్నారు.

## మూన్నాళ్ల ముచ్చటగా రోడ్డు మరమ్మతులు

**కేసముద్రం, నవంబర్ 3, ప్రభాతవార్త**

కాంట్రాక్టర్ల లాభాపేక్ష, అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా నాణ్యత లోపించిన పనులు ప్రజలకు ఇబ్బందికరంగా మారుతున్నాయి. ప్రధానంగా రోడ్ల మరమ్మతుల విశయంలో చోటు చేసుకుంటున్న నిర్లక్ష్యం వాహనదారులకు శాపంగా పరిణమిస్తున్నది. మండలంలోని ఓ ప్రధాన రహదారిపై కొద్ది మాసాల క్రితమే చేపట్టిన మరమ్మతుల పనులు మూన్నాళ్ల ముచ్చటా మారిపోయిన దుస్థితి ఇందుకు నిదర్శనంగా చెప్పవచ్చు. కేసముద్రం మండల కేంద్రం నుండి తొర్రూరు పట్టణానికి వెళ్లే ప్రధాన రహదారి పలు చోట్ల శిథిలమై గుంతలు పడి వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా మారగా ఆరు మాసాల క్రితం రోడ్డుకు మరమ్మతులు చేపట్టారు. కొద్ది కాలానికే రోడ్డు మళ్లీ గుంతల మయంగా మారుతూ పరిస్థితి ఎప్పటిలాగే మారిపోయిందని పట్టణ వాసులు ఆరోపిస్తున్నారు. విలేజి కేసముద్రం గ్రామానికి చెందిన పలువురు గురువారం శిథిలమవుతున్న రోడ్లను పరిశీలించి తమ ఆవేదనను వ్యక్తం చేసారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్, తహసిల్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయాలకు వెళ్లే రోడ్డుపై ప్యాచ్ వర్క్ పేరుతో చేపట్టిన పనులు మూన్నాళ్లే ముఠిపించాయని ఆరోపించారు. ప్యాచ్ వర్క్ చేసిన చోట రోడ్డు మళ్లీ శిథిలమై గోతులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని అసహనం వ్యక్తం చేసారు. ఇప్పటికైనా అధికారులు రోడ్డు దుస్థితిని గుర్తించి ప్రజా ప్రయోజనాలను ధృష్టిలో ఉంచుకొని వెంటనే మరమ్మతుల పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేసారు. రోడ్డు పరిశీలించిన వారిలో తుపిల్ల వెంకన్న, కొమ్ము రాహుల్, దేవదానం, ఆవు కట్టయ్య, దుర్గం సంజీవ, సామేలు, సుధాకర్, రాజు, సందీప్, యాకుబ్ పాల్గొన్నారు.



## పోడు సర్వేను పరిశీలించిన ఆర్డీఓ



**గూడూరు, నవంబర్ 3, ప్రభాతవార్త**

మహబూబాబాద్ ఆర్డీఓ కొమురయ్య గురువారం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలోని గాజులగట్టు, పాటిమీదితండా గ్రామపంచాయతీల పరిధిలో నిర్వహిస్తున్న పోడు భూముల సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆయా గ్రామాల్లో పోడు భూములకు హక్కు పత్రాల కొరకు రైతులు చేసుకున్న ధరఖాస్తుల పరిశీలిన ప్రక్రియ కొనసాగుతున్న తీరును ఈ సందర్భంగా ఆయన పరిశీలించారు. సర్వే జరుపుతున్న అధికారులకు, ఎఫ్‌ఆర్సీ కమిటీలకు పలు సూచనలు చేసారు. అనంతరం మండలంలోని అయోధ్యాపురం గ్రామంలో క్రీడా ప్రాంగణం కొరకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో తహసిల్దార్ అశోక్‌కుమార్, ఎంపిఓ ప్రసాదరావు పాల్గొన్నారు.

## విశ్రాంతి పోలీసుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

### నూతన భవన ప్రారంభోత్సవంలో చీఫ్‌విప్





**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**

విశ్రాంతి పోలీసుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. హనుమకొండలో విశ్రాంత పోలీసుల ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన దాస్యం పాల్గొని మాట్లాడుతూ ఒక్కసారి పోలీస్ యూనిఫామ్ వేసుకుంటే వారు బ్రతికున్న రోజులు సమాజంలో ఎంతో బాధ్యతాయుతంగా మెలుగుతారని చీఫ్ విప్ అన్నారు. రిటైర్డ్ పోలీసుల సంక్షేమం పట్ల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు.

అంతేకాకుండా మీ కుటుంబానికి ప్రభుత్వంతో పాటు పోలీసు వ్యవస్థ మొత్తం అండ్డగా ఉంటుందన్నారు. మీ విలువైన సేవలను సమాజం మరువలేదన్నారు. ఇప్పుడున్న విశ్రాంత పోలీస్ ఉద్యోగుల సంక్షేమ సంఘాన్ని సహకార సంఘంగా నమోదు చేసుకొని మీ సంఘ పురోభివృద్ధి పాటుపడాలని కోరారు. ఆ సహాకర సంఘానికి తన వంతుగా ఆయన జీతం నుండి 1,16,000 రూపాయలు గౌరవ అధ్యక్షునిగా అందిస్తున్నానన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంత్, పోలీస్ కమీషనర్ డా.తరుణ్‌జోషి, గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, సంక్షేమ సంఘం అద్యక్ష కార్యదరుశులు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కదిలే స్పీడు బ్రేకర్లు!

### విచ్చలవిడిగా రోడ్లపై పశువుల సంచారం

### నిత్యం తప్పని అవస్థలు

### తరుచు ప్రమాదాలు

### పట్టించుకోని అధికారులు

**పరకాల- ప్రభాతవార్త**

రోడ్లపై అడ్డదిడ్డంగా తిరిగే పశువుల కారణంగా నిత్యం ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. పట్టణంలో ఏ వీధిలో చూసిన పశువుల కారణంగా తరుచూ ప్రమాధాలు జరుగుతున్నాయి. వాహానాలపై వెళ్లే వారు సాధారణ వేగంతో వెళ్తున్న అకస్మాత్తుగా రోడ్లపైకి వచ్చే పశువులతో వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రమాధాల బారిన పడుతున్న వారి సంఖ్య రోజు పెరుగుతూనే ఉంటోంది. పశువుల కారణంగా ఒళ్లు, వాహానాలు గుల్లవుతున్నాయి. ఆసుపత్రిలో వైద్య ఖర్చులకు వామనాల మరమ్మత్తులకు తడిసిమోపెడవుతోందని జనం వాపోతున్నారు.

**ప్రధాన కూడళ్లలోనూ పశువులే...**

పట్టణంలో మెయిన్ రోడ్డులో బస్టాండ్ సెంటర్, వెల్లంపల్లి రోడ్డు పరిధిలో పండ్ల దుకాణాలు, ఇతర దుకాణాల నుంచి వచ్చే వ్యర్ధాల కోసం పశువులు ఆయా కూడళ్లలో తిష్టవేస్తున్నాయి. హుజురాబాద్ రోడ్లులో ఉన్న పలు దుకాణాలు, పలు హోటళ్ల వద్ద పెద్ద సంఖ్యలో పశువులు సంచరిస్తూ రోడ్లపై వాహన ప్రమాదాలకు కారణమవుతున్నాయి. నిత్యం రద్దీగా ఆయా కూడళ్లలో ట్రాఫిక్ నిలిచిపోయేలా చేస్తూ పట్టణ వాసులకు, ప్రయాణికులకు తలనొప్పిగా మారాయి.

**పదుల సంఖ్యలో ఆవులు....**

పట్టణంలో దుకాణాలు, రోడ్ల పక్కన ఇతర ప్రదేశాలలో చెత్తచెదారాలను, కాగితాలను తినేందుకు 50కి పైగా ఆవులు నిత్యం పట్టణంలో రహదారులపై సంచరిస్తున్నాయి. మున్సిపల్ సిబ్బంది వీటిని అదుపు చేసేందుకు ఏ మాత్రం చర్యలు తీసుకోవడం లేదు. దీంతో పశువుల యజమానులు పలు పితుకుని ఆవులపై రోడ్లపైకి విచ్చలవిడిగా వదిలేస్తున్నారు. రోడ్ల పక్కన పచ్చదనం కోసం నాటిన మొక్కలను కూడా పశువులు తినేస్తున్నాయి. స్థానిక బస్టాండ్ నుంచి హుజురాబాద్ రోడ్డు వరకు ఏర్పాటు చేసిన డివైడర్‌లో అలంకారం కోసం లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన మొక్కలను సైతం అవి తినేస్తున్నాయి. పశువుల కారణంగా కలుగుతున్న ఇబ్బందులను తొలగించాలని పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

**అధికారులు స్పందించాలి....**

**- సంఘ పురుషోత్తం, వ్యాపారి, పరకాల**



పట్టణంలో పశువుల సంచారం చాలా ఎక్కువగా ఉంది. రోడ్లపై విచ్చలవిడిగా సంచరిస్తున్న పశువులతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. వీటి కారణంగా ప్రజలు, వాహన చోదకులు నిత్యం అవస్థలు పడుతున్నారు. తక్షణం అధికారులు స్పందించి రోడ్లపైకి పశువులను ఇష్టానుసారంగా వదిలేస్తున్న యజమానులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలి.

**కింద పడిపోయాను**

**ముక్తవరం సాయిక్రిష్ణ**

**పూల వ్యాపారి, పరకాల....**



మెయిన్ రోడ్డులో ఇటీవల బైక్‌పై వెళ్తుండగా ఒక్కసారి రెండు పశువులు అడ్డంగా రావడంతో కింద పడిపోయాను. నా చేతికి, కాలికి గాయమైంది. నా వైద్యానికి, ద్విచక్రవాహనం మరమ్మత్తులకు రూ. 1500 ఖర్చాయింది. నిత్యం చాలా మందికి ఇదే పరిస్థితి ఎదురవుతోంది. పురపాలక సంఘం అధికారులు స్పందించి రోడ్లపై పశువుల సంచారం అరికట్టాలి.





# సర్వసభ్య సమావేశంలో రసభాస

## అంగన్వాడీ కేంద్రంలో దొడ్డు బియ్యం ఇస్తున్న తీరును తప్పు పట్టిన సర్పంచ్‌లు

## సర్వసభ్య సమావేశంలో మాట్లాడిన ఎంపీటీసీలు సర్పంచ్‌లు

ప్రభాతవార్త, ఎల్కతుర్తి

మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన సర్పంచులు ఎంపీటీసీలు వివిధ శాఖల నుంచి వచ్చిన అధికారుల ముందు చర్చించిన విషయం ప్రకారం అంగన్వాడీ కేంద్రంలో దొడ్డు బియ్యం ఆహార విషయంలో మాట్లాడుతూ స్థానిక ఎంపీపీ స్వప్న ఎంపీడీఓ సునీత ముందు ఉంచిన నివేదిక ప్రకారం బావు పేట సర్పంచ్ దాట్ల రాము, ఎంపీటీసీ ఇంద్రసేనారెడ్డి తెలిపిన ప్రకారం అంగన్వాడీ కేంద్రంలో సరైన పద్ధతిలో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు సరైన పద్ధతిలో పౌష్టికాహారం అందించడం లేదని గ్రామాలనుంచి వచ్చిన సర్పంచ్‌లు ఎంపీటీసీలు సమావేశంలో అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దొడ్డు బియ్యం అనేది సరైన పద్ధతి కాదని అందరి ఇళ్ళల్లో తినేది సన్నబియ్యం తింటున్నారని విషయంపై వారు చర్చించి సన్నబియ్యం అలవాటు పడి దొడ్డు బియ్యాన్ని రద్దు చేస్తూ కేంద్రాలకు వస్తూ చూసి వెళ్తున్నారని విషయాన్ని వారు గుర్తు చేశారు. దొడ్డు బియ్యాన్ని అంగన్వాడీ సెంటర్‌లో తినక అక్షయపాత్ర ఏర్పాటు చేయడం వల్ల చల్లబడిన ఆహారాన్ని గర్భిణీ స్త్రీలు బాలింతలు చూసి వెళ్తున్నారని ఈ సందర్భంగా సర్వసభ్య సమావేశంలో వివిధ గ్రామా సర్పంచ్‌లు ఎంపీటీసీలు ఆవేదన వ్యక్తం చేసూనత వారికి వివరించారు. ఆర్టీసీ హెల్త్ ప్రభుత్వ పాఠశాలల, సోషల్ వెల్ఫేర్ పాఠశాల విధి విధానాల పట్ల సర్వసభ్య సమావేశంలో చర్చించారు. అదే విధంగా స్థానిక తహశీల్దార్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ చేపట్టే కార్యక్రమంలో భాగంగా ఆహార భద్రత కార్డు విషయంలో మీసేవ కేంద్రంలో నమోదు చేసుకోవాలని కొత్త రేషన్ కార్డు సంబంధించింది చిన్న పిల్లల నమోదు విషయంలో కూడా మీసేవ కేంద్రంలో నమోదు చేసుకొని ఉండాలని ఇంతకుముందు నమోదు విషయంలో పరిశీలించి నమోదు చేస్తామని ఈ సందర్భంగా తహశీల్దార్ రవీందర్ రెడ్డి అన్నారు. ఎక్సైజ్ శాఖ మూడోసారి దుమ్మా కొట్టడం వల్ల ఎక్సైజ్ శాఖపై జిల్లా కలెక్టర్‌కు షోకాజ్ నోటీసుతో కంప్లైంట్ చేస్తున్నామని ఈ సందర్భంగా అన్నారు. సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రామారావు మాట్లాడుతూ గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం అమ్ముతూ ఉండడం వల్ల ప్రజలు కూలీలు విద్యార్థులు తప్పుదోవ పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన సర్పంచ్‌లు ఎంపీటీసీలు ప్రభుత్వ అధికారులు అనధికారులు ఉపాధి హామీ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.





# వార్త

# బల్దియా ప్రధాన కార్యాలయాన్ని ఆకస్మిక తనికీ చేసిన మేయర్ గుండు సుధారాణి

## పలు విభాగాల పరిశీలన



ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

వరంగల్ బల్దియా ప్రధాన కార్యాలయంలో గురువారం నగర మేయర్ గుండు సుధారాణి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో ఇన్వార్డ్, అవుట్ వార్డు విభాగం, కంప్యూటర్ విభాగాలలో పర్యవేక్షించి ఆయా విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది జాబ్ చార్ట్ ప్రగతిని మేయర్ అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు ఇన్వార్డు సిబ్బంది నిర్వహిస్తున్న రిజిస్టర్స్, సహాయ కేంద్రంలో టెలిఫోన్ ఆపరేటర్‌లకు వచ్చే కాల్స్ వివరాలు, నిర్వహణ తీరును పరిశీలించి మేయర్ కొంత మేరకు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ అనిసుర్ రషీద్, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, పర్యవేక్షకులు ఆర్. ఆనంద్‌కుమార్, ఐటీ మేనేజర్ రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల బాలుర వసతి గృహ స్థలాన్ని కాపాడండి

వరంగల్ నవంబర్ 3ప్రభాతవార్త:

పశ్చిమ ఎమ్మెల్యే ప్రభుత్వం చీఫ్ విప్ దాస్యం వినయ్ బాస్కర్ వికలాంగుల కొరకు నూతన వికలాంగుల వసతి భవన నిర్మాణం కొరకు కోటి, 60లక్షల రూపాయాలను మంజూరు చేసి వికలాంగులకు నూతన భవన స్థలంలో మిగులు ప్రభుత్వ వికలాంగుల బాలుర వసతి గృహ స్థలాన్ని కొంత మంది వికలాంగులను భయపెట్టి15 సంవత్సరాల నుండి అక్రమించు కోవడానికి ప్రయత్నిస్తున్నారని నవ తెలంగాణ వికలాంగుల ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఎయ్.డిఅజీమ్ అన్నారు. గురువారం జిల్లా వికలాంగుల ఆధ్వర్యంలో నిరసన తెలిపిన అనంతరం ఆయన మాట్టాడుతూ ప్రభుత్వా స్థలాన్ని కాపాడాలని వికలాంగులందరు జిల్లా అధికారులు మహిళ, శిశు వికలాంగుల సంక్షమ శాఖ నిమ్మకు నీరెత్తిన్నటు వ్యవహరిస్తున్నారని అన్నారు. హస్టల్ ప్రహరీ గోడను మంవగళవారం అర్ధరాత్రి జెసిబీతో వచ్చి వికలాంగులను బయపెట్టి గోడపు కూలగొట్టారు. ఈ స్థలం మాదని అక్రమ తవ్వకాలు చేస్తున్నారని ఎమ్మెల్యే వెంటనే స్పందించి దివ్యాంగులను వెంటబెట్టుకుని కల్టెర్ క్యాంపు, కార్పొనేషన్ కమీషనర్ తో మాట్లాడి న్యాయంచేప్తానని హామీఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగ్రుతి వికలాంగుల విభాగం అధ్యక్షులు డా.లింగమూర్తి, రాజేశ్వర్‌రావు, పశ్చిమ నియోజకవర్గ అధ్యక్షుడు నడిపెల్లి శ్రీదర్ రావు, విజేందర్, కాజు, విజయ్ భాస్కర్, నెక్కొండ సాగర్, తదితరులు పాల్గొన్నారు.




# సైబర్ నేరగాళ్ల మోసాలకు బలి కావద్దు

## కాజీపేట ఏసీపీ శ్రీనివాస్



భీమదేవరపల్లి, నవంబర్ 3, ప్రభాతవార్త

సైబర్ నేరగాళ్ల మోసాలకు బలికావద్దని కాజీపేట ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. గురువారం ముల్కనూర్ మహిళా డైరీ జనరల్ మేనేజర్ మార్పాటి భాస్కర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సైబర్ నేరాలపై అవగాహణ కార్యక్రమానికి కాజీపేట ఏసీపీ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల 4జి నుంచి 5జికి మారుస్తామని నమ్మబలికి ఓటీపీ చెప్పగానే మీ ఖాతాల్లో డబ్బులు వారి ఖాతాలోకి జమ జరిగే అవకాశం ఉంటుందని సైబర్ నేరగాళ్ల మెసేజ్ పెట్టిన ఫోన్ చేసినా నమ్మవద్దని పేర్కొన్నారు. మీకు పంపించిన మెసేజ్‌లో ఆధార్ నెం. బ్యాంక్ వివరాలు నమోదు చేయాలని అడిగి దానికి సంబంధించిన ఓటీపీ నంబర్ మీరు వారికి చెబితే మీ ఖాతాలోని డబ్బులు మాయమైపోతాయని అప్రమత్తంగా ఉండాలని మోసానికి గురైన వారు వెంటనే 1930 నెంబర్‌కి సమాచారం అందించాలని తెలిపారు. సైబర్ మోసగాళ్ల మోసాలకు గురికావద్దని మీ పరిసర ప్రాంతాల్లో ఉన్న ఈ గ్రామాల్లోని ప్రజలకు మహిళలకు అవగాహణ కల్పించాలి కోరారు. డైరీ జీఎం మాట్లాడుతూ ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న కొద్ది సైబర్ నేరగాళ్ల మోసం పెరుగుతున్నాయని అవగాహణ కార్యాక్రమాల ద్వారా సైబర్ నేరగాళ్ల మోసాలను అరికట్టడచ్చని స్మార్ట్ ఫోన్ వాడే కొందరి యువకులు బెట్టింగ్‌ల ద్వారా కూడా మోసాలు జరుగుతున్నాయన్నారు.

ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి శ్రీనివాస్ ముల్కనూర్ ఎస్సై ప్రవీణ్ కుమార్ ముల్కనూర్ డైరీ సిబ్బంది మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్‌లో పారిశుధ్య పనులు క్రమం తప్పకుండా చేయాలి



ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

గ్రేటర్ వరంగల్ మహానగరం 22వ డివిజన్ కార్పొరేటర్ఆదేశాల మేరకు డ్రైనేజీ కాలువలు, శానిటేషన్ పనులు క్రమం తప్పకుండా చేయించాలని వాతావరణ మార్పులు, దోమల వల్ల సీజనల్ వ్యాధులు ప్రభవిల్లే అవకాశం లేకపోలేదని, ప్రజలకు ఏ ఇబ్బందులు కలగకుండా చూడాలని మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ ఎల్లస్వామిని ఆదేశించారు. స్థానిక కార్పొరేటర్ సూచనల మేరకు శానిటరీ ఇన్స్పెక్టర్, జవాన్ శానిటరీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులో ఫకీర్ గల్లీ, ఫస్ట్ బ్యాంక్ కాలనీ, వాసవి కాలనీలతో పాటురోడ్ల పక్కన చెత్త కుప్పలను, డ్రైనేజీ కాలువలలో నిలిచి ఉన్న వ్యర్థాలను తీయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జవాన్ గోల్కొండ కుమారస్వామి, శానిటరీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, డివిజన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నేర నివృత్తిపై ప్రజల్లో అవగాహన కల్పించాలి



**వరంగల్ క్రైమ్ నవంబర్ 3 ప్రభాతవార్త:** నేరాల నియంత్రణలో భాగంగా నేరస్థులకు నేరాలకు పాల్పడే తీరుపై ప్రజలకు అవగాహన కల్పించాలని వరంగల్ పోలీస్ కమీషనర్ ప్రజలకు సూంచించారు. హన్మకొండ డివిజన్ పోలీస్‌లు నూతనంగా రూపొందించిన నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించే సైన్ బోర్డులను వరంగల్ పోలీస్ కమీషనర్ గురువారం అవిష్కరించారు. హన్మకొండ పరిధిలోని ప్రజలకు దొంగతనాలు, సైబర్ నేరాలు, చైన్ స్నాచింగ్, ద్విచక్ర వాహన దొంగతనాలతో పాటు ట్రాఫిక్ నిబంధనలు తెలియజేసే రీతిలో రెండు వందలకు పైగా సైన్బోర్డులను రూపొదించారు. ఈ సైన్‌బోర్డులను హన్మకొండ డివిజన్ పరిధిలో ప్రధాన కూడుళ్ళతో పాటు ముఖ్యమైన రోడ్డు మార్గాల్లో ఏర్పాటు చేయబడుతాయి. ఈ సందర్భాండి పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ నేరాలను నియంత్రణలోభాగంగా ప్రజలకు నేరాలు జరిగే తీరుతో పాటు నేరం జరుగకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసులు ముమ్మరంగా ప్రచారం చేయాలని, అదే విధంగా సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని, అపరిచిత వ్యక్తులు పంపించే లింకులను క్లిక్ చేయవద్ధని, అలాగే తమ వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్ధని పోలీస్ కమీషనర్ ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో హన్మకొండ, సుబేదారి ఇన్సెపెక్టర్, ఎం.ఏ. సుకూర్, కేయూసి ఇన్సెపెక్టర్ పి.దయాకర్, హన్మకొండ ఇన్సెపెక్టర్ శ్రీనివాస్ జి పాల్గొన్నారు.

# ఎఐకెఎస్ జిల్లా కమీటి ఎన్నిక

మామునూర్ నవంబర్ 3ప్రబాతవార్త:

ఎఐకెఎస్ రైతు సంఘం జిల్లా నాయకుల ముఖ్య సమావేశం ను బండి పర్వతాలు అధ్యక్షతన నిర్వహించాడం జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి తీగల సాగర్ హజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. హన్మకొండ జిల్లా ఎఐకెఎస్ జిల్లా అధ్యక్షులుగా ముమ్మడి శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా బండి పర్వాతాలు, జుర్రు సంపత్, రాజన్న సర్కర్, జిల్లా కార్యదర్శిగా ఎం చుక్కయ, సహయ కార్యదర్శులుగా రవి, కోశాధికారిగా సాంబరాజు, ను కావల్సిన సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం శ్రీకాంత్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞత తెలిపి కమీటిని బలోపేతం చేస్తూ రైతుల అండగా నిలబడుతారన్నారు.




## వందేమాతరం స్టూడెంట్‌ఫెడరేషన్ ఆధ్వర్యంలో కమిటీ

*జనగామ టౌన్, నవంబరు 3, ప్రభాతవార్త:*

విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు, విద్యార్థుల ప్రతిభను ప్రపంచానికి చాటడానికి వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో




కాలేజీ కమిటీని ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర కార్యదర్శి కొండ్ర ప్రవీణ్ తెలిపారు. గురువారం జనగామ జిల్లాకేంద్రంలోని ఓ ప్రైవేటు డిగ్రీకళాశాలలో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా జె.అకిల, ఉపాధ్యక్షులుగా డి.సుమ, ప్రధాన కార్యదర్శులుగా శ్రీజ, మౌనిక, సౌమ్య, కార్యవర్గ సభ్యులుగా సాత్విక, అశ్విత, మమత, ప్రవల్లిక, కోశాధికారులుగా శిరీష, అపర్ణ, కమిటీసభ్యులుగా శ్రావణి, పూజ, ఫోసియ, గిరిజ, శ్యామల, అరుణలత, ఐశ్వర్య, మేఘన, కవిత, మనీషాలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అనిల్‌చౌహాన్, రాధిక, సృజన, రిష్కా, సమీర్, కార్తిక్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

*పాలకుర్తి, నవంబరు3, ప్రభాతవార్త:*

రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను



సద్వినియోగం చేసుకోవాలని ఎల్లరాయిని తొర్రూరు పీఎస్ సీఎస్ చైర్మన్ మైసిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఈరవెన్ను, కోతులబాద్ గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలులో మధ్య దళారులను ఆశ్రయించి మోసపోవద్దని అనా న్నరు. ఈ కార్యక్రమంలో ఈరవెన్ను సర్పంచ్ ముస్కు నిర్మల చంద్రబాబు యాదమ్మ, డైరెక్టర్ రాందాన్, ముస్కు కేశవరాం, పులిప్రభాకర్, తొడుసు దామోదర్, ఈర్ల రాజు, అంజయ్య, మైసిరెడ్డి, పోగుం ాములు, ముస్కు సుధాకర్, నాగరాజు, నర్సమ్మ, ఎంపీటీసీ యాదగిరి, రైతు కోఆర్డినేటర్‌లు ఏనుగు అంజిరెడ్డి, వెంకటయ్య, సీఈవో యం.రణధీర్, కంప్యూటర్ ఆపరేటర్‌రాజేందర్ పాల్గొన్నారు.

## లింగాలఘణపురం ఎస్‌ఐగా బాధ్యతలు చేపట్టిన ప్రవీణ్ భోగం

*లింగాలఘణపురం, నవంబరు3, ప్రభాతవార్త:*

లింగాలఘణపురం ఎస్ఐగా భోగం ప్రవీణ్ గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఎస్ఐగా పనిచేసిన రఘుపతి సాధారణ బదిలీలో భాగంగా జనగామకు వెళ్లడంతో నూతన ఎస్ఐగా ప్రవీణ్ బాధ్యతలను చేపట్టారు. ప్రవీణ్ జనగామలో ఎస్ఐగా పనిచేసి లింగాలఘణపురంకు బదిలీపై వచ్చారు.

## దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

### - బంగారు ఆభరణాలు, నగదు స్వాదీనం

### - చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు

*జఫర్‌గడ్, నవంబరు3, ప్రభాతవార్త:*

వ్యసనాలకు అలవాటై దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని వర్ధన్నపేట ఏసీపీ ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. జఫర్‌గడ్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ సదన్‌కుమార్, ఎస్ఐ మాధవ్‌తో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామానికిచెందిన బెల్లి సందీప్ డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్నాడని ఆన్‌లైన్ పేకాట ఆడుతూ డబ్బులుపోగొట్టుకోవడంతో పేకాట గేమ్ ఆడేందుకు డబ్బు లేకపోవడంతో దొంగతనాలకు పాల్పడుతున్నాడని అన్నారు. గతంలో సుబేదారి పోలీస్‌స్టేషన్ పరిధిలో దొంగతనం చేసి రెండు వారాలు జైలుకు వెళ్లి మళ్లీ అదే అలవాటుగా ఇంటికి తాళంవేఇసన వెంటనే టార్గెట్ చేసుకుని చోరీలు చేస్తున్నాడని నాలుగు దొంగతనాల్లో వడ్డేగూడెం గ్రామానికిచెందిన కొల్లూరు ప్రభాకర్ ఇంట్లో ఒక పుస్తెలతాడు కమ్మలు, ఉంగరం, పట్టగొలుసులు, ఐదువేల నగదు అదేవిధంగా తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పొన్నాల రవి ఇంట్లో మూడు ఉంగరాలు, ఒకజత కమ్మలు పట్టీలు, 30వేల నగదు, రాయపర్తి మండలం మొరికిరాల గ్రామంలో 1800నగదు, పాలకుర్తి మండలం దర్ధెపల్లి గ్రామంలో రెండు ఉంగరాలు రెండు జతల కమ్మలు వీటన్నింటి దొంగతనం చేసి అట్టి బంగారాన్ని కుదువపెట్టుకుని వచ్చిన డబ్బులతో ఒక బండిని కొనుగోలు చేశాడని, మిగతా డబ్బును ఆన్‌లైన్ గేమ్‌లకు ఉపయోగించారని తెలిపారు. కాగా, గురువారం సాయంత్రం జఫర్‌గడ్ మండలకేంద్రంలోని నల్లబండ క్రాస్ వద్ద మోటార్ చెక్ చేస్తుండగా అనుమానాస్పదంలో కనబడడంతో సందీప్‌ను అదుపులోకి తీసుకుని విచారించడంతో దొంగతనాలకు పాల్పడింది తానే అని ఒప్పుకోవడంతో దొంగిలించిన సొమ్మును స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అంతేగాకుండా ఒక మోటారుసైకిల్, 20వేల నగదును రికవరీ చేయడం జరిగిందన్నారు. సందీప్‌కు సహకరించిన మామిండ్ల రాజ్‌కుమార్‌ను సైతం అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించడం జరిగిం దన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ కృష్ణంరాజు, పాషా పాల్గొన్నారు.






## ఊరూరా కొనుగోలుకేంద్రాలుపెట్టి ధాన్యంకొన్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

*బచ్చన్నపేట, నవంబరు3, ప్రభాతవార్త:*

దేశంలో ఊరూరా కొనుగోలు కేంద్రాలు పెట్టి ధాన్యం కొన్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని రైతుబంధుసమితి జనగామ జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, జడ్పీవైస్ చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి, ఎంపీపీ బావండ్లనాగజ్యోతి అన్నారు. గురువారం మండలంలోని గ్రామాలలో ఏపీఎం జ్యోతి, పీఏసీఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్ అధ్యక్షతన ఐకేపీ ఆధ్వర్యంలో బచ్చన్నపేట, పోచన్నపేట, సాల్వాపూర్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో కేసీరెడ్డిపల్లి, బోనకొల్లూరు, లక్ష్మాపూర్, బండనాగారం, కట్కూరు, ఆలీంపూర్, గంగాపూర్, నాగిరెడ్డిపల్లి, కొన్నె లింగంపల్లి, మన్‌సాన్‌పల్లి, రామచంద్రాపూర్, ఇటుకాలపల్లి, నక్కవానిగూడెం, నారాయణపురం గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో మాదిరిగానే అన్ని గ్రామాల్లోకొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి ధాన్యాన్ని ప్రభుత్వమే కొంటుందన్నారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రంలోనే ధాన్యాన్ని విక్రయించాలని తెలిపారు. ధాన్యం విక్రయించిన వారం రోజుల్లోనే డబ్బులు రైతుల ఖాతాల్లోజమ అవుతాయన్నారు. రైతులు పండించిన వరి ధాన్యానికి మద్దతు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను విపక్షపార్టీలు జీర్ణించుకోలేక పోతున్నాయన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీకల్లూరి అనిల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి, కల్లూరి సంజీవరెడ్డి, దూడల కనకయ్య, మల్లారెడ్డి, షబ్బీర్, బాలచందర్, లక్ష్మణ్‌గౌడ్, రాధ తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్‌స్టేషన్‌ను తనిఖీచేసిన ఏసీపీ రఘుచందర్

*రఘునాథపల్లి, నవంబరు3, ప్రభాతవార్త:*

వార్షిక తనిఖీల్లో భాగంగా రఘునాథపల్లి పోలీస్‌స్టేషన్‌ను ఏసీపీ డి.రఘుచందర్ గురువారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా స్టేషన్‌లో ఉన్నటువంటి వివిధ రకాల రికార్డులను పరిశీలించి ఎన్నికేసులు నమోదు అయ్యాయి వాటిలో ఎన్ని పరిష్కారం జరిగాయి అనే విషయాలు సీఐ, ఎస్ఐలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా పోలీస్‌స్టేషన్ సిబ్బందితో మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులపట్ల మర్యాదగా ప్రవర్తిస్తు పై అధికారుల ఆదేశాలను తూచ తప్పకుండా పాటించాలని సూచనలు చేశారు. పోలీస్ సిబ్బందికి కేటాయించినటువంటి గ్రామాలలో జరిగేటువంటి పోలీసులకు విషయాలపై ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని వాటిని పై అధికారులకు తెలియచేయాలని తెలిపారు. అదేవిధంగా పోలీస్‌స్టేషన్‌పరిధిలో ఉండేటువంటి రౌడీలు, అనుమానీతుల దినచర్యలను తెలుసుకుని వారిపై నిఘాకలిగి ఉండాలని సూచించారు. నమోదు చేసిన కేసులుపెండింగ్‌లో లేకుండా ఉండే విధంగా చూడాలని ఏసీపీ పోలీస్‌సిబ్బందికి చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఐ ఆర్.సంతోష్, ఎస్ఐ వీరేందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## బీజేపీ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన

*జనగామ టౌన్, నవంబరు 3, ప్రభాతవార్త:*

బీజేపీ పట్టణశాఖ ప్రధాన కార్యదర్శి సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో జనగామ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని విడుదల చేయాలని గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ మున్సిపల్ కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్రగుప్త హాజరై మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించకుండా సమయం ముగిసిన తరువాత కూడా ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎంపీలు మునుగోడు నియోజకవర్గంలో పర్యటించుకుంటు ప్రచారాలు నిర్వహిస్తు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారన్నారు. బుధవారం రాత్రి బండిసంజయ్‌ని అరెస్టు చేయడం అప్రజాస్వామికమని వెంటనే వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడరమేష్, నాయకులు దేవరాయ ఎల్లయ్య, పెద్దోజు జగదీష్, పులిగిల్ల చంద్రయ్య, వల్లాల ఉపేందర్, ఎర్రం ప్రసాద్, శివరామకృష్ణ, మధు, సురేందర్ పాల్గొన్నారు.



# ప్రతాపగిరి గుట్టను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి

**-జిల్లా కలెక్టర్‌కు విన్నవించిన ప్రజాప్రతినిధులు**

*కాటారం, నవంబర్ 3, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని ప్రతాపగిరి గుట్ట ప్రాచీన చారిత్రాత్మక ప్రాశస్త్యం కలిగనటువంటి దానిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య, చిదినేపల్లి ఎంపిటీసీ మహేష్ రవీందర్ రావు గురువారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రకు వినతి పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా ప్రతాపగిరి గుట్టపై మౌళిక వసతులను కల్పించాలని విన్నవించినట్లు తెలిపారు. ఈమేరకు కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వారితో పాటు యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కడారి విక్రమ్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి అశోక్, నాయకపోడు సంఘం నాయకులు గుంటి మధునయ్య, గుంటి కిష్టయ్య, పిట్టల సమ్మయ్య, పోలం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# కాటారం వార్త

## రాజనారాయణను సన్మానించిన మహముత్తారం పాత్రికేయులు

*మహముత్తారం, నవంబర్ 3, ప్రభాతవార్త*



టియుడబ్ల్యుజే(హెచ్ 143) యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా తడక రాజనారాయణ నియమితులైన సందర్భంగా గురువారం మహముత్తారం మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు తాటి బాపు ఆధ్వర్యంలో పాత్రికేయులతో కలిసి రాజనారాయణను వాలువాతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో మహముత్తారం పాత్రికేయులు కండెల రాంచంద్రం, సూర్యనారాయణ, సాజిద్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## బండి సంజయ్ అరెస్ట్ హేయమైన చర్య

**కేసిఆర్ ఓటమిని జీర్ణించుకోలేకనే కుట్రలు**

**-బిజేపి మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి**

*కాటారం, నవంబర్ 3, ప్రభాతవార్త*



మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ఓటమి పాలవుతుందనే దాన్ని జీర్ణించుకోలేకనే కుట్రలు పన్నుతున్నారని బిజేపి కాటారం మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర పోలీసులు బిజేపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌ను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రకటించారు. ఉప ఎన్నికల్లో ఎన్ని డబ్బులు, ప్రలోభాలకు గురి చేసిన బిజేపి అభ్యర్థి రాజగోపాల్ రెడ్డికి ఓటువేసి గెలిపిస్తారని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో బిజేపి జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, బిజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాగే రంజిత్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి పూసాల రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రమేష్ రాజీనామా

*కాటారం, నవంబర్ 3, ప్రభాతవార్త*



ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మారవేని రమేష్ తన పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ..బిజేపి పార్టీ తీసుకొచ్చిన నల్ల చట్టాలకు మద్ధతునిచ్చే టిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలోని విద్యార్తుల సమస్యల పరిష్కారంలో ఇబ్బందులకు గురి చేస్తుందని, అలాంటి టిఆర్ఎస్ పార్టీకి సిపిఐ పార్టీ మద్ధతు ఇవ్వడాన్ని వ్యతిరేఖిస్తూ రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

## భక్తులకు ఇబ్బందులు కల్గకుండా బందోబస్తు

**-ఏర్పాట్లను సందర్శించిన డిఎస్‌పి రాములు**

*రేగొండ, నవంబర్ 3, ప్రభాతవార్త*



బుగులోని జాతర సందర్భంగా జాతర ప్రదేశాన్ని భూపాలపల్లి డిఎస్‌పి అద్లూరి రాములు, చిట్యాల సిఐ పలి వెంకట్ సందర్శించారు. అనంతరం డిఎస్‌పి రాములు మాట్లాడుతూ..జాతర సమయంలో బందోబస్తు ఏర్పాట్లపై ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా ఉండేందుకు గాను అన్ని రకాల ఏర్పాట్లపై సమీక్షించినట్లు తెలిపారు. గుట్టపైకి గుట్టపైన గల బుగులోని వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ సిబ్బంది, జాతర ఛైర్మన్ కడారి జనార్ధన్, సర్పంచ్ కట్ల రాణి-మధుసూదన్ రెడ్డి, పాలకవర్గ సభ్యులతో జాతర విషయాల గురించి అడగి తెలుసుకున్నారు. వారివెంట స్థానిక ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## ప్రయాణ సౌకర్యం కల్పించడంలో అధికారులు విఫలం

**-ఏబివిపి జిల్లా కన్వీనర్ రాజ్ కుమార్**

*కాటారం, నవంబర్ 3, ప్రభాతవార్త*




విద్యార్థులకు విద్య పరంగా ప్రయాణ సౌకర్యం కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారని ఏబివిపి జిల్లా కన్వీనర్ వేల్పుల రాజ్ కుమార్ అన్నారు. గురువారం కాటారం మండలకేంద్రంలో ఏబివిపి ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. విద్యార్థులకు కాటారం మండల కేంద్రం నుండి పోలారం, ఉట్లపల్లి, అంకుషాపూర్ గ్రామాల మీదుగా కాటారంకు ఉదయం సాయంత్రం బస్సు సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాగుల సాయి కుమార్, కృష్ణ, వంశీ, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ మహిళ గ్రామ కమిటీ ఎన్నిక

**-గ్రామ అధ్యక్షురాలిగా బౌతు సుజాత**

*మహముత్తారం, నవంబర్ 3, ప్రభాతవార్త*



టిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు, జయశంకర్ భూపాలపల్లి జెడ్పీ ఛైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ ఆదేశాల మేరకు మహముత్తారం మండలం లోని మహబూబ్‌పల్లి మహిళ గ్రామ కమిటీని మహబూబ్‌పల్లి సర్పంచ్ ఎర్నేని మధూకర్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నట్లు టిఆర్ఎస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు లింగమల్ల రమాదేవి ప్రకటించారు. మహబూబ్‌పల్లి గ్రామ మహిళ అధ్యక్షురాలుగా బౌతు సుజాత, ఉపాధ్యక్షురాలుగా అరవెండి మహేశ్వరి, సుద్దాల గౌరమ్మ, ప్రధాన కార్యదర్శి గుంటి లక్ష్మి, సంయుక్త కార్యదర్శిగా ఎర్నేని పద్మ, కార్యదర్శి జిట్ట పద్మ, ప్రచార కార్యదర్శి పంగ పోసక్క ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ రాధారపు స్వామి, మహముత్తారం మండల అధ్యక్షుడు కల్వచర్ల రాజు, యూత్ అధ్యక్షుడు జాటోత్ జైపాల్ నాయక్, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు వావిల్ల చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి మేడిపల్లి సతీష్, మహబూబ్‌పల్లి గ్రామ అధ్యక్షుడు జాడిపెల్లి సమ్మయ్య, యూత్ అధ్యక్షుడు ఎర్నేని రాజయ్య, గౌరవ అధ్యక్షుడు ఎర్నేని సారయ్య, కో-ఆప్షన్ జాడీ స్వామి, టిఆర్ఎస్ సీనీయర్ నాయకులు కుమ్మరి సమ్మయ్య, ఎర్నేని పోతరాజు మంద సంతోష్, సుద్దాల రవి, గుంటి చంద్రయ్య, బూతం మధూకర్,, బిస్లా సంతోష్, వావిల్ల సుమన్, తాళ్లపల్లి నగేష్, నుకల నరేందర్, గ్రామశాఖ అధ్యక్షుడు ముకులోత్ మోతిలాల్, రామగిరి దుర్గయ్య, అట్టెం చంద్రయ్య, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీసు ఉద్యోగ ఆశవాహులకు ఉచిత శిక్షణ

*కాటారం, నవంబర్ 3, ప్రభాతవార్త*

ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోలీసు ఉద్యోగ ఆశావహులకు దేహదారుఢ్య, ఈవెంట్స్‌పై ఉచిత శిక్షణను ఇప్పించడం జరుగుతుందని కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య తెలిపారు. గురువారం శిక్షణ శిభిరాన్ని సందర్శించి, అభ్యర్థులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈసందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ..ఉత్తీర్ణత సాధించిన 40మందికి పండ్లు, గుడ్లు అందిస్తూ, అనుభవజ్ఞులైన శిక్షకులతో ట్రైనింగ్ ఇస్తున్నట్లు తెలిపారు. కావున ఇట్టి అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## రోడ్డు మరమ్మతులు తామే చేశానడం విచారకరం

**-రేగులగూడెం సర్పంచ్ దోమ రాహూల్ రెడ్డి**

*కాటారం, నవంబర్ 3, ప్రభాతవార్త*

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రేగులగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని గోపాల్‌పూరన రోడ్డు పూర్తిగా కొట్టుకపోయింది. దీంతో ప్రజా రవాణా సౌకర్యాలకు తీవ్ర అంతరాయం వాటిల్లందని రేగులగూడెం సర్పంచ్ దోమ రాహూల్ రెడ్డి తెలిపారు. దీనిపై ప్రజల సౌకర్యార్థం కోసం గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆమోదంతో పంచాయతీ నిధుల నుండి తాత్కలికంగా రోడ్డు మరమ్మతు చేయడం జరిగిందని కానీ మరమ్మతు పనులను కొంతమంది ప్రజాప్రతినిధులు తామే చేపించినట్లుగా ప్రగల్భాలు పలుకడం విచారకమని సర్పంచ్ రాహూల్ రెడ్డి గురువారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఇట్టి రోడ్లును పరిశీలించేందుకు గతంలో జిల్లా కలెక్టర్ వచ్చి చూసి రోడ్డు మరమ్మతుకు గాను కొంత నిధులను మంజూరు చేపిస్తామన్న మాట వాస్తవమే కానీ అనివార్య కారణాల వల్ల నిధులు కూడా మంజూరు కాలేదని గుర్తు చేశారు. కావున తాత్కలిక రోడ్డు మరమ్మతును గ్రామ పంచాయతీ నిధులతో, పాలకవర్గం ఆమోదంతో చేసినట్లు తెలిపారు. ఇప్పటికైనా చొరవ తీసుకొని గోపాలపురంకు శాశ్వత రోడ్డు నిర్మాణం కొరకు కృషి చేయాలని కోరారు.

జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# సూరారంలో పోడు భూములపై అవగాహన

*మహదేవపూర్, నవంబర్ 3, ప్రభాతవార్త*

మహదేవపూర్ మండలంలోని సూరారం గ్రామ పంచాయతీలోని రైతువేదికలో గురువారం పోడు భూములపై అవగాహన కార్యక్రమాన్ని సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం ఎంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ.. గిరిజన రైతులు అయితే 2005డిసెంబర్ 13వ తేది వరకు ముందు సాగు చేసుకొని ఉండాలని, ఇతర ఎస్సీ, బిసీ, ఇతర రైతులు 75సంవత్సరాల క్రితం అంటే మూడు తరాల ముందు నుండి సాగులో ఉన్నట్లయితే వారికి పోడు భూముల పట్టాలు పొందుటకు అర్హులవుతారని అన్నారు. ఈఅవగాహన కార్యక్రమంలో సర్పంచ్, ఎంపిపి రాణిబాయి-రామారావు, తాసీల్దార్, ఎఫ్ఆర్ఓ కమల, ఎస్ఐ, ఎంపిఓ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## స్పెషల్ డ్రైవ్ ద్వారా ప్రవేశాలకు గడువు

*భూపాలపల్లి, నవంబర్ 3, ప్రభాతవార్త*



తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా పదవ, ఇంటర్‌లో స్పెషల్ డ్రైవ్ ద్వారా ప్రవేశాలు పొందుందుకు ఈనెల 10వ తేది వరకు గడువు ఉందని కావున సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆశావర్కర్లను ఉద్దేశించి కో-ఆర్డినేటర్లు కుసుమ కృష్ణమోహన్, గోనె శ్రీనివాస్ కోరారు. ఓపెన్ స్కూల్ ద్వారా పొందినటువంటి సర్టిఫికెట్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు ఉపయోగపడుతుందని, అలాగే పైచదువులు చదువుటకు కూడా వినియోగించుకోవచ్చని వారు తెలిపారు. అలాగే ఇది వరకు కుటుంబ పరిస్థితుల వల్ల చదువుకోలేని వారు ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా మంచి అవకాశం ఉందని, దీనిని వినియోగించుకొని ఉన్నత స్థాయిలో ఎదగాలని తెలిపారు. డాక్టర్‌లు జ్యోతి, ఉమా, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## బదిలీ అధికారి ఘన సన్మానం

*భూపాలపల్లి, నవంబర్ 3, ప్రభాతవార్త*



ఏరియా సేప్టి అధికారి బచ్చా రవీందర్ భూపాలపల్లి నుండి ఆర్‌జి 2 ఏరియాకు బదిలీ అయిన సందర్భంగా జివిటిసి భూపాలపల్లికి ఆహ్వానించి వారితో ఎస్ఓ టు జిఎంను ఆహ్వానించినట్లు తెలిపారు. కాగా బచ్చా రవీందర్‌ను శాలువాతో, పూలగుచ్ఛంతో చిరు సత్కారం, సన్మానం చేసినట్లు తెలిపారు. సన్మాన కార్యక్రమంలో జివిటిసి సిబ్బంది వి.మహేష్(డిప్యూటీ జిఎం), ఇన్‌స్ట్రక్టర్స్ చంచు ఆంజనేయులు, బందెల చందర్ రావు, ఆడేపే రమేష్, అలువాల దేవేందర్, సోను పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి

*దుగ్గొండి, నవంబర్ 3, ప్రభాతవార్త*

విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని ఎంపిడివో కృష్ణప్రసాద్ అన్నారు. మండలంలోని తిమ్మంపేట అంగన్వాడీ కేంద్రాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా విద్యార్థుల రిజిస్టర్‌ను పరిశీలించారు. చిన్నపిల్లలకు ప్రతి రోజు ఆహారం ఇస్తున్నారా, బాలా అమృతం పంపిణి చేస్తున్నారా, అంగన్‌వాడి కేంద్రానికి ఎంతమంది పిల్లలు వస్తున్నారు అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంటగది, చిన్నపిల్లల నమోదు రిజిస్టర్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మోడెం విద్యాసాగర్, అంగన్‌వాడీ టీచర్ అరుణలు ఉన్నారు.

## సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలకు శంకుస్థాపన

*భూపాలపల్లి, నవంబర్ 3, ప్రభాతవార్త*



భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదో వార్డు మహబూబ్‌పల్లి గ్రామంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ఆదేశాల మేరకు మహబూబ్‌పల్లిలో సీసీ రోడ్లు, డ్రైనేజ్ కాలువల కోసం రూ.2కోట్ల 62లోల నిధులతో పనులకు గురువారం మున్సిపల్ ఛైర్‌ఫర్సన్ సెగ్గెం వెంకటరాణి-సిద్ధు టెంకాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఛైర్‌ఫర్సన్ మాట్లాడుతూ..ఎమ్మెల్యే గండ్ర ఎన్నికల సమయంలో చెప్పిన విధంగానే అభివృద్ధి పథంలో నడుస్తుందని, వారు చెప్పిన మాట నిలబెట్టుకున్నారని అన్నారు. తొమ్మిదో వార్డు కౌన్సిలర్ సంపత్, పదవ వార్డు కౌన్సిలర్ బద్ది సమ్మయ్య, తొమ్మిదో వార్డు అధ్యక్షుడు సంకటి మొగిలి, టిఆర్ఎస్ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మా భూములకు రక్షణ కల్పించాలి

### -బాధిత రైతుల మొర

*ములకలపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త :*



మా భూములకు రక్షణ కల్పించాలని మండల పరిధిలోసి సీతారాంపురం గ్రామానికి చెందిన కొందరు రైతులు అధికారులను వేడుకున్నారు. గురువారం మండల కేంద్రమైన ములకలపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సర్వేనెంబరు 241/1/2, 241/1/3/4 లో సుమారు 40 ఎకరాల వ్యవసాయ భూమి తమకు వారసత్వంగా వచ్చిందని, ఆ భూమికి సంబంధించి ఏజెన్సీ యాక్ట్‌కు ముందునుంచే రికార్డులన్నీ తమపేరు మీదనే ఉన్నాయని, అయినప్పటికీ అక్రమంగా తమ భూముల్లో చొరబడి గుడిసెలు వేశారని ఆరోపించారు. ఈ విషయమై తాము కోర్టుకు వెళ్లడంతో అనుకూలంగా తీర్పువచ్చిందని, పోలీసులు రక్షణ కల్పించాలని కోర్టు సైతం ఆదేశించిందన్నారు. అధికారులు తక్షణమే స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో షబ్బీర్ అహ్మద్, హఫీజ్ హహ్మద్, షకీల్ అహ్మద్, రఫీ అహ్మద్‌లు పాల్గొన్నారు.

## వాగ్ధానాలు నెరవేర్చడంలో పాలకులు విఫలం

*దుగ్గొండి, నవంబర్ 3, ప్రభాతవార్త*

ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య అన్నారు. మండలంలోని తొగర్రాయి గ్రామంలో గురువారం వ్యవసాయ కార్మిక సంఘం ప్రథమ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కార్మికుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం నిత్యవసర సరుకుల ధరలు పెంచి సామాన్య మానవుడిపై పనుభారం మోపిందన్నారు. గ్యాస్, డిజిల్, పెట్రోల్, ధరలు తగ్గిస్తామని చెప్పిన పాలకులు తగ్గించడం లేదన్నారు. ప్రతి సంవత్సరం కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. నిత్యవసర సరుకుల ధరలు పెంచి సామాన్య మానవుడు కొనలేని పరిస్థితి నెలకొందన్నారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం మండల నూతన కమిటీ అద్యక్షుడు బొల్ల సాంబయ్య, ఉపాధ్యక్షుడు చెలుపూరి మొగిళి, గోవిందు మౌనిక, సహాయ కార్యదర్శి పర్లపల్లి రవి, కుక్కముడి కవిత, కమిటీ సభ్యులు రాధ లక్ష్మి, లాసాని రాజేశ్వర్‌రావు, రాజు, గిన్నె సాంబయ్యలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నమిండ్ల స్వామి, పుచ్చకాయల కృష్ణారెడ్డి, వేములపల్లి ఓదేలు, అక్కపెల్లి సుధాకర్, చల్లా నర్సింహారెడ్డి, బ్రహ్మాచారి, శ్రీను, బొల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాడిపశువుల పెంపకంపై సమాచారం సేకరించిన ట్రేని కలెక్టర్లు

*దుగ్గొండి, నవంబర్ 3, ప్రభాతవార్త*

మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో పాడిపశువుల పెంపకంపై మండల పశువైద్యాధికారి రామ్మోహన్ నుంచి ట్రేని కలెక్టర్లు సమచారాన్ని గురువారం సేకరించారు. డాక్టర్ ఎంఆర్‌సిహెచ్ ఆర్‌డి ఇన్స్యూట్ ఆఫ్ తెలంగాణ ఆలిండియా సర్వీస్ సెంట్రల్ నాల్గో బ్యాచ్‌కు చెందిన సెక్యూరిటీ విలేజ్ స్టడీ ప్రోగ్రామ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పశువైద్యాధికారి పాడిపశువులను ఎలా పెంచాలో వివరించారు. పశుపోషణ గురించి వచ్చే వ్యాదులను గాలి కుంటు వ్యాదులు దొమ్మ వ్యాదులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. వ్యాదుల నివారణకు మందుల గురించి తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ట్రేని కలెక్టర్లు విజయశ్రీ, శుభం అగర్వాల్, వర్ష, విశ్వాస్, మనేష్‌కుమార్, సర్పంచ్ పాండవుల సురేందర్, ఎంపిటిసి సుమన్, ఉపసర్పంచ్ రాజబాబు, పంచాయతీ కార్యదర్శి కొండాయిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శిపై కలెక్టర్‌కు ఫిర్యాదు

*దుగ్గొండి, నవంబర్ 3, ప్రభాతవార్త*

విధులు సక్రమంగా నిర్వహించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న గ్రామ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని దుగ్గొండి ఉపసర్పంచ్ యాదగిరి సుధాకర్ బొట్ల నరేష్, జిల్లా కలెక్టర్ గోపికి గురువారం పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శి, కారోబార్ల పాలకవర్గ సభ్యులు చెప్పే విషయాలను పెడచెవిన పెడుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని కలెక్టర్ ఆరోపించారు. బిల్లులు లేకుండా చెక్కులపై సంతకం చేయాలని అంటున్నాడన్నారు. ఆశా వర్కర్‌ను అసభ్య పదజాలంతో దూషించారన్నారు. పంచాయతీ కార్యదర్శిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కక్కెర్ల ప్రమోద్, పులి ప్రశాంత్, గై.నాగార్జున, గై శ్రీధర్, కిషోర్, వినత్, రవీందర్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## రోడ్లపై గుంతలను మరమ్మత్తులు చేస్తాం

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, నవంబర్ 03, ప్రభాతవార్త:*
జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో వివిధ ప్రాంతాలలోని రోడ్లు



గుంతలమయంగా మారిపోవడం వలన సామాన్య ప్రజలకు, వాహనదారులకు అనేక ఇబ్బందులు కలుగుతున్నాయి. దీనిలో భాగంగా గురువారం 36వ వార్డు సర్వేపల్లి రాధాకృష్ణ వీధి నాగేంద్ర స్వామి దేవాలయమునకు వెళ్లే రోడ్డు గుంతలు పడడంతో మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్, వార్డు కౌన్సిలర్ నీరజా రెడ్డి ధర్మన్నలు పరిశీలించారు. అనంతరం కమీషనర్ మాట్లాడుతూ రోడ్ల నిర్మాణం చేపట్టి ప్రజలకు ఉపయోగపడే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, పట్టణ ప్రణాళిక అధికారి నవీన్, విద్యాసాగర్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మానుకోట నుండి నకిరేకల్, హైద్రాబాద్‌కు బస్సు సర్వీసు

**- ప్రయాణీకుల సౌకర్యం కోసమే నిర్ణయం**

**- డిపో మేనేజర్ జె. విజయ్**

*మహబూబాబాద్ రూరల్, నవంబర్ 03, ప్రభాతవార్త:*
ఈ ప్రాంత ప్రజల సౌకర్యార్థం మహబూబాబాద్ జిల్లా డిపో నుండి ఉదయం 7:30 ని॥లకు బయలుదేరి వయా కురవి, తానంచెర్ల, నకిరేకల్, తుంగతుర్తి ప్రాంతాల నుండి దిల్‌సుఖ్‌నగర్‌కు చేరుకొనుటకు ఆర్టీసీ బస్సు సర్వీసులు ఏర్పాటుచేయడం జరుగుతుందని డిపో మేనేజర్ జె. విజయ్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలో ఆర్టీసీ డిపో మేనేజర్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ డిపో నుండి అనునిత్యం రెండు బస్సులను హైద్రాబాద్ ప్రాంతానికి కేటాయి ంచడం జరిగిందని, అందులో మరోవైపు శనిగపురం,



దంతాలపల్లి, మద్దిరాల, తుంగతుర్తి, తిరుమలగిరి, బోనగిరి, జగద్గిరిగుట్ట ప్రాంతాలకు బస్సు సర్వీసులను నడపడం జరుగుతుందన్నారు. కావున ప్రయాణీకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ నెల 5 నుండి ఈ ప్రాంతాలకు బస్సు సర్వీసుల ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా మహబూబాబాద్ ఆర్టీసీ డిపో బస్టాండ్ ఆవరణలో త్వరలో సిసి రోడ్డు పనుల మరమ్మత్తులు చేపట్టడం జరుగుతుందని వీటికి సంబంధించిన ప్రక్రియ కూడా పూర్తయిందన్నారు. అంతేకాకుండా మహబూబాబాద్ డిపో నుండి నిత్యం వేములవాడకు వెళ్లే భక్తుల కొరకు బస్సు సర్వీసును ఏర్పాటుచేయడం జరిగిందని తెలిపారు.

## గిరిజన వసతి గృహాలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

*మహబూబాబాద్, నవంబర్ 03, ప్రభాతవార్త:*
గత అనేక సంవత్సరాలుగా గిరిజన ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పద్దతిలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయం ముందు గత కొన్ని రోజుల నుండి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వసతి గృహాలలో కార్మికుల ద్వారా అనేక పనులు చేయించుకోవడం జరుగుతుందని, వారి సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చూపడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు బెజ్జం ఐలేష్, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాపోరాటాల్లో అరుణోదయ పాత్ర కీలకం

*మహబూబాబాద్ అగ్రికల్చర్, నవంబర్ 03, ప్రభాతవార్త:*
అనునిత్యం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ (ఎంఎల్) న్యూడెమొక్రసీ చేస్తున్న పోరాటాలకు



అరుణోదయ సాంస్కృతిక సమైఖ్య కీలకపాత్ర పోషిస్తుందని సంఘ రాష్ట్ర అధ్యక్షులు నాగన్న అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని భట్టు అంజయ్య భవనంలో పార్టీ జిల్లా కార్యదర్శి మండల వెంకన్న అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సాంస్కృతిక రంగంలో ఘనమైన చరిత్ర కలిగిన అరుణోదయ ప్రజా పోరాటాల్లో తనవంతు పాత్రను పోషిస్తుందని, విద్యార్థులు, యువకులు, కార్మికులు, రైతాంగాన్ని, మహిళలను మేలుకొల్పేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 19, 20 తేదీలలో మహబూబాబాద్‌లో జరిగే అరుణోదయ సాంస్కృతిక సమైఖ్య రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బండారి ఐలయ్య, భిక్షపతి, ఎస్‌కె. జాని, సక్రు, వెంకన్న, లింగ్య, తిరుపతమ్మ, సామ పాపయ్య, ఎస్‌కె. బాబు, బానోత్ దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూముల రైతులకు పట్టాలివ్వాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారథి**

*మహబూబాబాద్ రూరల్, నవంబర్ 03, ప్రభాతవార్త:*
అనేక సంవత్సరాల నుండి పోడు భూములను సాగుచేసుకొని జీవనం కొనసాగిస్తున్న పోడు రైతులకు పట్టాలివ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.



విజయసారథి అన్నారు. గురువారం మండలంలోని ముడుపుగల్, అయోధ్య గ్రామాలలో అటవీ శాఖాధికారులు సర్వే కోసం వచ్చిన క్రమంలో ఆయన మాట్లాడుతూ పోడు భూములలో వ్యవసాయం చేసుకుంటున్న రైతులపై అటవీ శాఖాధికారులు అక్రమ కేసులు పెట్టారని, వీటిని పూర్తి స్థాయిలో పరిశీలించి సాగుచేసుకుంటున్న భూములకు హక్కుపత్రాలు ఇవ్వాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో బి. అజయ్, పాండురంగాచారి, పెరుగు కుమార్, సందీప్, రేషపల్లి నవీన్, శ్రీనివాస్, సతీష్, ఎల్లయ్య, శేఖర్, రవి, సాయి, వెంకన్న, రమేష్, రాములు, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.




## సమాచారం ఇవ్వకుండా నిధుల కెటాయించినట్లు చెప్పడం సరికాదు

*గార్ల, నవంబర్3 ప్రభాతవార్త:*
మండల అభివృద్ధికై ప్రభుత్వం మంజూరు చేసిన నిధుల కెటాయింపు



తీర్మాణ సమావేశానికి సమాచారం ఇవ్వకుండా అవమానపరిచి నిధులు కెటాయించామని ఎంపిపి చెప్పుకోవడం సరికాదని పెద్దకిష్టాపురం ఎంపిటిసి ఆలోత్ పరంగణి అన్నారు. మండల పరిధి సర్వన్‌తండా గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమే మాట్లాడుతు మండల అభివృద్ధి దృష్ట్యా ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను ప్రాదేశిక నియోజకవర్గాల అభివృద్ధికై నిధుల కెటాయింపు కోసం మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి మిగితా ఎంపిటిసీలకు సమాచారం ఇచ్చి మాకు కనీసం సమాచారం ఇవ్వకుండా ఎంపిపి మూడ్ శివా జీచౌహన్ వారి ఇష్టారాజ్యంగా నిధులు కెటాయించుకొన్నారన్నారు. పెద్దకిష్టాపురం ప్రాదేశిక నియోజకవర్గం అభివృద్ధికి 6లక్షల50వేలు కెటాయించినట్లు చెప్పడం అవాస్తవమన్నారు. కేవలం 4లక్షల50వేలు మాత్రమే కెటాయించారని తెలిపారు. సమావేశానికి సమాచారం ఇవ్వకపోవడంపై ఎంపిడిఓ రవీందర్‌కు ఫోన్‌చేసి అడిగితే నిర్లక్ష్యపు సమాదానం ఇచ్చారని, ఈవిషయమై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరిగిదన్నారు. ఈవిషయమే కాకుండా రాజకీయంతో ఎటువంటి సంబ ంధంలేని ఉద్యోగం చేసుకుంటున్న నాభర్తను బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. మండల అభివృద్ధిలో ఎంపిటిసిలందరి కలుపుకొని పోతు అభివృద్ధికి పాటుపడాలని ఆమే సూచించారు. ఈకార్యక్రమంలో బి.కమిలి, లక్ష్మీ, కాంతి, ఎం.సురేష్, తదితరులు ఆమే వెంట ఉన్నారు.

## రైల్వేపట్టాల సమీపంలో గుర్తుతెలియని మృతదేహం

*గార్ల, నవంబర్3 ప్రభాతవార్త:*
డోర్నకల్, గుండ్రాతిమడుగు రైల్వే స్టేషన్ల మద్యన రైల్వే దిగువ లైన్ పట్టాల పక్కన గల చెత్తకుప్పలో గుర్తుతెలియని మృతదేహం లభ్యమైనట్లు డోర్నకల్ జిఆర్పి రైల్వే ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. డోర్నకల్ గుండ్రాతిమడుగు స్టేషన్‌ల మద్య గల కెఎం 458/18-10 నంబర్ గల రైల్వే స్తంభం సమీపంలో విధులు నిర్వర్తిస్తున్న రైల్వే లైన్‌మెన్ పట్టాల పక్కన పూర్తిగా శిధిలావస్థ చేరుకున్న గుర్తు తెలియని మృతదేహాన్ని గమనించి సమాచారం అందించినట్లు పెర్కొన్నారు. సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని అన్నం ఫౌండేషన్‌కు సమాచారం అందించి ఆనవాళ్ళు, పోస్ట్‌మార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన పెర్కొన్నారు. ఆచూకి తెలిసిన వారు 9490332143 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

## అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటుచేసే వరకు ఆందోళన చేపడతాం

**- లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బోడ రమేష్ నాయక్**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, నవంబర్ 03, ప్రభాతవార్త:*
భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటుచేసే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బోడ రమేష్ నాయక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు సమీపంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కుల సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు ఆందోళనకు సంఘీభావం ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఆరు నెలల క్రితం మున్సిపల్ పాలక మండలి అంబేద్కర్ సెంటర్‌ను అభివృద్ధి చేసి అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటుచేస్తామని అందులో అన్ని సంఘాల అభిప్రాయాలు కూడా తీసుకోవడం జరుగుతుందని చెప్పి, ఇప్పుడు ఉన్న పాత విగ్రహానికే రంగులు వేస్తున్నారని తెలిపారు. గతంలో పాలకమండలి ఇచ్చిన హామీ ప్రకారం కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్ నాయక్, వివిధ సంఘాల నాయకులు గుగ్గిళ్ల పీరయ్య, దుడ్డెల రామ్మూర్తి, నాగరాజు, బెజ్జం ఐలేష్, అంజిబాబు, గోపి, శ్రీనివాస్, బాలాజి, వెంకన్న, సిద్దు, నరేష్, హాతిరాం, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడుతాం

### పాలకులారా..! సర్పంచ్‌ల ఆత్మహత్యలను నిలువరించండి

### సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు బీరవెళ్ళి డిమాండ్

*నెల్లికుదురు, నవంబర్ 3, ప్రభాతవార్త*

పాలకప్రభుత్వాలు నిధులు ఇవ్వకున్న బలవంతంగా గ్రామ అభివృద్ధి పనులను చివరకు అధికారులతో ఒత్తిడి చేయించైనా పనులను చేయించిందని,కానీ నిధులు ఇవ్వకపోవడంతో సర్పంచ్‌లు అప్పులపాలై ఆత మ్రఆత్యలకు పాల్పడుతున్నారని,పాలకులారా..! సర్పంచ్‌ల తక్షణమే పెండింగ్ బిల్లులు చెల్లించకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడుతామని ,నిధులు చెల్లించి ఆత మ్రహాత్యలను నిలువరించండని నెల్లికుదురు సర్పంచ్,సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు బీరవెళ్ళి యాదగిరిరెడ్డి డిమాండ్ చేశారు.గురువారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు బానోతు బీముడు అధ్యక్షతన మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ..గ్రామపంచాయతీలకు ఇవ్వాల్సిన నిధులు గత 8నెలలుగా టిఎఫ్‌సి,4నెలలుగా ఎస్ఎఫ్‌సి నిధులను గ్రామపంచాతీల్లో జమచేయకపోవడంతో సర్పంచ్‌లు చెప్పుకోలేకా,మొత్తుకోలేకా ఆర్దిక ఇబ్బందులు పడ్తున్నారన్నారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని పథకాలను అమలు చేస్తూ,పనులు చేసినవాటికి బిల్లులు రాకపోవడంతో అప్పులపాలై నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.బిల్లులు చెల్లించకపోగా తిరిగి ప్రస్తుతం క్రీడా ప్రాంగణాల నిర్మాణాలు చేపట్టాలని ఆదేశించడంతో మానసికంగా కుంగిపోతున్నామన్నారు.ఈనెల 10వరకు ప్రభుత్వాలు స్పందించకపోతే 11నుండి రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడుతామన్నారు.తక్షణమే ముఖ్యమంత్రి కేసిఆర్,మంత్రులు స్పందించి పెండింగ్ బిల్లులు చెల్లించినట్లైయితే గ్రామాభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామని సవాల్ విసిరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిక్కునాయక్, పరుపాటి రుక్మిణివెంకట్‌రెడ్డి,కొమ్ము అనీల్,ఉబ్బని అనీల్,గాయపు జయపాల్‌రెడ్డి,నరేష్,పరమేష్,మంగ్యా,తూళ్ళ సంద్య,కావమల పద్మసాయిలు తదితరులు పాల్గొన్నారు.



## కులవృత్తులకు ప్రభుత్వం చేయూత

*నెల్లికుదురు,నవంబర్ 3,ప్రభాతవార్త*

కులవృత్తులకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీఠ వేస్తు,కులవృత్తుల అభివృద్ధికి చేయూత అందిస్తుందని స్థానిక ఎంపిపి ఎర్రబెల్లి మాదవిన వీన్‌రావు అన్నారు.గురువారం మండల కేంద్రంతోపాటు మండలంలోని బ్రాహ్మణకొత్తపెల్లి చెరువులో ఉచితంగా చేపపిల్లలను పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టగా నెల్లికుదురు పెద్దచెరువులో చెపట్టిన కార్యక్రమంలో ఎంపిపి ముఖ్య అతిధిగా పాల్గొని తన చేతుల మీదుగా స్థానిక సర్పంచ్ బీరవెళ్ళి యాదగిరిరెడ్డి,ఎంపిటీసి వెన్నాకుల వాణిశ్రీనివాస్‌తోపాలు మత్స్య శాఖ అధికారులతో కలిసి చేపపిల్లలను చెరువులో వదిలారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ గుండ్లపెల్లి యాకయ్య,మత్స్య శాఖ జిల్లా పరిశీలకురాలు భారతి,జిల్లా అధికారిని నాగమణి,మండల అధికారి వద్ద శ్రీపతి,బయ్య రాజు,వేణు,సొసైటీ అధ్యక్షులు కోల సోమయ్య,కార్యదర్శి మైస వెంకన్న,సీనియర్ సోసైటీ బాద్యులు మైస అంజయ్యతోపాటు పలువురు సోసైటీ సభ్యులు,ముదిరాజ్‌లు పాల్గొన్నారు.



## జర్నలిస్టు బాలాజీకి సన్మానం

*పెద్దవంగర,నవంబర్ 03ప్రభాతవార్త*

ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ మహాబుబాబాద్ జిల్లా ఉపాధ్యాక్షులుగా ఇటీవలే ఏకగ్రీవంగా ఏన్నికైన మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్టు పానుగోతు బాలాజీ నాయక్‌ని గురువారం పలువురు నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పత్రిక పాత్రికేయుల పాత్ర సమాజంలో కీలక పాత్ర పోషిస్తుందని,సమాజాన్ని అభివృద్ధి వైపు అడుగులేసేలా వారి వార్తలు ఉంటాయని అన్నారు.కలం ఆయుధం లాంటదని అందకారంలో ఉన్నా అజ్ఞానులను సైతం వెలుగు వైపు నడిపేలా చేస్తుందని ,చిమ్మ చీకట్లు కమ్మిన ఈ సమాజాన్ని తట్టి మరీ కాంతిని ప్రసరింప చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తెరాస రాష్ట్ర నాయకులు నేహ్రూనాయక్,బీఎస్పీ మండల కన్వీనర్ రాంపాక కీరణ్ మాదిగ,సర్పంచ్ భీమా నాయక్,జగ్గనాయక్,బాలు నాయక్,దస్రు నాయక్,ఆ సంఘ అధ్యక్షుడు రవినాయక్,రాము నాయక్,లక్ష్మణ్ నాయక్,మనోహర్ నాయక్,పెద్దవంగర ప్రెస్ గౌరవ అధ్యక్షుడు భద్రయ్య చారి,మధు మాదిగా,కోశాధికారి వేణు,పిఆర్‌ఒ యాకన్న,రాజు,సభ్యులు ఐలయ్య,భాస్కర్,మధు,శ్రీశైలం పాల్టోన్నారు.



## కార్యకర్తకు అండగా టీఆర్ఎస్ పార్టీ

*పెద్దవంగర,అక్టోబర్ 22,ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య,మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మలు అన్నారు.గురువారం మండల కేంద్రంలోని పడమటితండ గ్రామ సర్పంచ్ పటేల్ నాయక్ మామ భూక్య కిష్టునాయక్ అనార్యోంతో మృతి చెందగా ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్ కుమార్,నాయకులు శ్రీరాం సుధీర్‌బాబు, రాజుయాదవ్ ,కృష్ణమూర్తి, సత్తయ్య,గోపాల్‌రెడ్డి,రమేష్,గద్దల వెంకన్న,సోమనర్శయ్య, యాకయ్య, కేశవులు,అశోక్,ఎల్లయ్య ,పార్శ రాములు, వెంకటసోములు, యాకసోములు ,దయాకర్,కుమార్,సోమల్లు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

*మరిపెడ, నవంబర్ 03, ప్రభాతవార్త:*

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఈ నెల 8,9 తేదీలలో జరిగే బిల్డింగ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య కార్మిక యూనియన్ నాయకులకు పిలుపునిచ్చారు. గురువారం మున్సిపాలిటీ కేంద్రంలోని ఆర్అండ్‌బి అతిథి గృహావరణలో ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంఘం కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తుందన్నారు. అందరి సహాయ సహకారంతోనే అపరిష్కృతంగా ఉన్న కార్మికుల సమస్యలను రాష్ట్ర నాయకుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. అప్పుడు మన సమస్యల దశల వారిగా ప్రాధాన్యత క్రమంలో పరిష్కరింపబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, బాబు, సైదులు, మురళి, సుధాకర్, వెంకన్న, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## ఆత్మవిశ్వాసంతో విజయం సాధించాలి

### - జిల్లా ఎస్పీ శతర్‌చంద్ర పవార్

*మహబూబాబాద్, నవంబర్ 03, ప్రభాతవార్త:*

ఇటీవల ఎస్సై, కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షలలో ఎంపికైన అభ్యర్ధులకు ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్టు ఉచిత శిక్షణ కోసం ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్పీ శతర్‌చంద్ర పవార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధృఢసంకల్పం, ఆత్మవిశ్వాసంతో విజయం సాధించాలని ఈ నెల 7 నుండి శిక్షణ ప్రారంభమవుతుందన్నారు. పోలీసు శాఖ ద్వారా ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అందుకు అభ్యర్ధులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ సతీష్, రూరల్ సిఐ రవికుమార్, ఆర్ఐ నర్సయ్య, లాలుబాబు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, అభ్యర్ధులు, తదితరులు పాల్గొన్నారు.



## సమాజం గర్వపడేలా ఉన్నస్థాయికి చేరుకోవాలి

*గార్ల, నవంబర్3 ప్రభాతవార్త:*

బాల్యదశ నుండియే ఉన్నతలక్ష్యంను ఎంచుకొని లక్ష్యసాధనకై కష్టపడి చదువుకొని కన్నతల్లిదండ్రులు, సమాజం గర్వపడేలా ఉన్నత స్థాయికి చేరుకోవాలని మహబూబాబాద్ మాజీపార్లమెంటు సభ్యులు అజ్మీర సీతారాంనాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బంజార సేవాసమితి పాఠశాలను మాజీ ఐపిఎస్ అధికారి డిటినాయక్,లతో కలిసి సందర్శించారు.ఈసందర్బంగా పాఠశాల, వసతిని విద్యార్థుల విద్యను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. నిరుపేద విద్యార్థులను పాఠశాలలో చేర్చుకొని తల్లిదండ్రులను మరింపించే విధంగా వసతి,భోజనం అందిస్తు నాణ్యమైన విద్యను అందిస్తున్నందుకు విద్యార్థులు సద్వినియోగం చేసుకొని భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్‌కు కృషి చేస్తున్న బిఎస్ఎస్ పాఠశాలకు అవసరమైన భూమి కెటాయించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీఐపిఎస్ అధికారి డిటి నాయక్, ఆర్అండ్‌బి చీఫ్ ఇంజనీరు మోహన్‌నాయక్, ఐడిబిఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ హీమునాయక్, బంజారసేవా సమితి వ్యవస్థాపకులు జోగిరాంనాయక్, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీచైర్మన్ భూక్య నాగేశ్వరావు, పాఠశాల ఉపాద్యాయ సిబ్బంది, తదితరులున్నారు.





## అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

**గంగారం, నవంబర్ 3, ప్రభాతవార్త**

పీడిత తాడిత ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేసి అమరులైన వారి త్యాగాలు వెలకట్టలేనివని, గోదావరి లోయ ప్రతిఘటన పోరాటంలో ఎందరో అమరులు తమ రక్తంతో ఎర్రెండాను ఎరుపెక్కించారని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు పుల్లన్న అన్నారు. ఎన్డీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమరవీరుల సంస్మరణ దినోత్సవాలలో భాగంగా మండలంలోని కోమట్లగూడెం గ్రామపంచాయతి పరిధిలోని పలు గ్రామాల్లో గురువారం అమరవీరుల సంస్మరణ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా పుల్లన్న మాట్లాడుతూ అమరుల ఆశయసాధన కోసం ప్రతినబూనాలన్నారు. భూమి, భుక్తి, దేశ విముక్తి కోసం ప్రాణాలర్పించిన అమరులకు జోహార్లు పలకాలన్నారు. ఈ ప్రాంతంలో ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించిన ఎంతోమంది తమ అమూల్యమైన ప్రాణాలను త్యాగం చేసారన్నారు. వీరోచితమైన పోరాటల్లో ప్రభుత్వ పాశవిక నిర్భంధకాండను అనుభవించారన్నారు. ఈ సందర్భంగా కోమట్లగూడెంలో గొగ్గళ్ల లక్ష్మన్న స్థూపం వద్ద సీనియర్ నాయకుడు తాళ్ల కొమురెల్లి, జనగం నారాయణ స్థూపం వద్ద మధురకోళ్ల సాంబన్న, కాటినాగారం గ్రామంలోని ఈసం లక్ష్మన్న స్థూపం వద్ద ఈసం సారయ్య, పెద్ద ఎల్లాపురం గ్రామంలో పరిదల స్మారక స్థూపం వద్ద గుండగాని జనార్ధన్‌లు ఎర్రజెండాలు ఎగురవేయగా పార్టీ శ్రేణులు విప్లవ జోహార్లు, నివాళులర్పించారు. ఇంకా ఈ కార్యక్రమాల్లో జిల్లా కార్యదర్శి బండారు ఐలయ్య, డివిజన్ కార్యదర్శి పెనక వెంకన్న, నాయకులు మల్లన్న, రవి, గణేష్, శ్రీకాంత్,˜, జయేందర్,పాల్గొన్నారు.




## సమస్యలపై స్పందిస్తున్న ఆర్అండ్‌బి అధికారులు

**ములుగు, వనంబర్ 3, ప్రభాతవార్త :**

రోడ్లపై ఏర్పడ్డ గుంతలతో పాటు ప్రజలకు మెరుగైన రవాణ సౌకర్యం అందించేందుకు వారి దృష్టికి వచ్చిన సమస్యలపై ఆర్ అండ్ బి అధికారులు వెంటనే స్పందిస్తున్నారు. ఇటీవల వెంకటాపూర్ మండలంలోని మారేడుగొండ చెరువు మత్తడి సమీపంలోని లో లెవల్ వంతెన పై ఏర్పడ్డ ప్రమాదకర గుంటపైన, అలాగే వెంకటాపూర్ మండల కేంద్రం ఎల్లారెడ్డిపల్లె గ్రామాల మధ్య మూలమలుపు వద్ద ఉన్న పిచ్చి చెట్లను తొలగించాలని వార్త దినపత్రికలో కథనాల ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లగానే స్పందించి మరమ్మతులు చేపట్టారు. అలాగే రామప్పలో పొంచి ఉన్న ప్రమాదం అనే కథనాన్ని గురువారం ప్రచురితం కావడంతో ఏఈ రాకేశ్ స్పందించి రెండు రోజుల్లో మరమ్మతులు చేపడతామని ప్రభాతవార్త కు తెలిపారు. ఎప్పటికప్పుడు స్పందిస్తూ రోడ్లుపై ప్రమాదకరంగా ఉన్న చోట మర్మతులు చేపడుతున్న ములుగు డిఈ రాజన్ కు, వెంకటాపూర్ ఏఈ రాకేష్‌కు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

## యువజన అవార్డులకు దరఖాస్తు చేసుకోవాలి

### డివైఎస్ఓ పి.వి.ఆర్ చారి

**ములుగు, నవంబర్ 3, ప్రభాతవార్త :**

జాతీయ యువజన అవార్డులకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా యువజన క్రీడల అధికారి పి.వి.ఆర్ చారి తెలిపారు. జాతీయ అభివృద్ధి, సామాజిక సేవలో ఉత్తమ సేవలదించిన అర్హులైన యువతీయువకులు 15 సంవత్సరాల నుండి 29 సంవత్సరాల వయస్సు కలిగిన వారు అర్హులని ఆయన పేర్కొన్నారు. అర్హులైన యువతీయువకులు ఈ నెల 4వ తేదీలోగా జిల్లా యువజన క్రీడల అధికారి కార్యాలయంలో దరఖాస్తుతో పాటు మూడు పాస్‌పోటోలను సమర్పించాలని ఆయన తెలిపారు. జిల్లాకు చెందిన అర్హులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## క్రీడా కారులను అభినందించిన ఏఎస్పీ

**ఏటూర్‌నాగారం, నవంబర్ 3, ప్రభాతవార్త:**

మేడారం క్రీడా పోటీలలో ఛాంపియన్ షిఫ్ సాధించిన క్రీడా కారులకు మరియు ఫిజికల్ డైరెక్టర్లను ఏటూర్‌నాగారం ఏఎస్పీ అశోక్ కుమార్ అభినందిస్తూ కాఫీ కప్స్ న బహుమతులుగా గురువారం అందజేశారు. విజజేతలుగా నిలిచిన క్రీడా కారులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రామోజీ ఫిలింసిటీ సందర్శనకు పంపండం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐ ం రాజు, ఎస్ఐ రమేష్, కోచ్ పర్వతాల కుమార్ స్వామి, పాల్గొన్నారు.



## మద్యం తాగి వాహనాలు నడపడం ప్రమాదకరం

**స్టేషన్‌ఘన్‌పూర్,నవంబరు3, ప్రభాతవార్త:**

మద్యం తాగి వాహనాలు నడపడం వల్లప్రమాదాలు జరుగుతాయని స్థానిక ఎస్ఐ శ్రావణ్‌కుమార్ తెలిపారు. గురువారం డివిజన్‌కేంద్రంలో ఆయన వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అతివేగం పనికిరాదని, ముఖ్యంగా బైక్ నడిపేవారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. ప్రతీ వాహనదారుడు తప్పనిసరి తమ వాహనాలకు సంబంధించిన భీమా, పొల్యూషన్ పత్రాలతోపాటు లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. లేనియెడల వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు బైక్ ఇవ్వరాదని ఒకవేళ ఇస్తే బైక్‌ను సీజ్ చేసి బైక్ యజమానిపై కేసునమోదు చేస్తామని తెలిపారు. హెల్మెట్ ధరించి బైక్‌ను నడపడం శ్రేయస్కరమని ఒకవేళ ప్రమాదం జరిగినప్పుడు తలకు గాయాలు కాకుండా చేసే ప్రాణాలను కాపాడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసరావు, కానిస్టేబుల్ మోహన్, రవిప్రసాద్, గౌస్‌పాషా, హోంగార్డు సమ్మయ్య పాల్గొన్నారు.



## రోడ్డుప్రమాదంలో వ్యక్తి మృతి

**జనగామ టౌన్, నవంబరు3, ప్రభాతవార్త:**

జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్ డ్రైవర్ ఉపేందర్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన సంఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. బచ్చన్నపేట మండలం తమ్మడపల్లికి చెందిన ఉపేందర్ ప్రస్తుతం అదనపు కలెక్టర్ కారు డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. బుధవారం రాత్రి విధులు ముగించుకుని తనబైక్‌పై స్వగ్రామమైన బచ్చన్నపేట మండలంలోని తమ్మడ పల్లికి వెళ్లే క్రమంలో జనగామ మండ˘లం కేశవాపూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉపేందర్ దుర్మరణం చెందాడు. ఈఘటనపట్ల పలువురు సంతాపం వ్యక్తంచేశారు. కాగా, సౌమ్యుడిగా పేరున్న ఉపేందర్ గతంలో జనగామ కలెక్టర్లుగా విధులు నిర్వహించిన శ్రీదేవసేన, వినయ్‌కృష్ణారెడ్డి, నిఖిల, ప్రస్తుత కలెక్టర్ శివలింగయ్యవద్దడ్రైవర్‌గా విధులు నిర్వహించారని, ఆరు నెలల నుంచి అడిషనల్ కలెక్టర్‌డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



## పీడీఎస్ బియ్యం పట్టివేత

**బచ్చన్నపేట,నవంబరు3, ప్రభాతవార్త:**

అక్రమంగా రవాణా చేస్తున్న పీడీఎస్ బియ్యంను సమాచారం మేరకు పోలీసులు పట్టుకున్నారు. గురువారం మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామంలో అక్రమంగా పీడీఎస్ బియ్యం తరలిస్తున్నట్లు సమాచారం మేరకు ఎస్ఐ సృజన్‌కుమార్ పట్టుకున్నారు. యాదాద్రి జిల్లా రాజపేట మండలం పుట్టగూడెం గ్రామానికిచెందిన భూక్య నరేష్, కేసిరెడ్డిపల్లి గ్రామం నుంచి ఏడుక్వింటాళ్ల పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తుండగా పట్టుకుని కేసునమోదు చేసినట్లు తెలిపారు.



## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

### ఎస్సై ఎస్.కె తాజొద్దిన్

**వెంకటాపూర్, నవంబర్ 4, ప్రభాతవార్త :**

పర్యావరణాన్ని పరిరక్షిరంచుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని ఎస్సై ఎస్.కె తాజొద్దిన్ అన్నారు. వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుర్రంపేటలో గురువారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవులు రోజు రోజుకు అంతరించిపోతున్నాయని ఆయన అన్నారు. ఫలితంగా పర్యావరణం కలుషితమవుతుందని, వాతావరణం వేడెక్కిపోతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ పాక సదానందం, గుర్రం సర్పంచ్ మార్క శ్వేత రవి, సుబ్బక్కపల్లి సర్పంచ్ సుమన్, గ్రామ పంచాయతీ సిబ్బంది, మధు స్వామి, కె. రాజేందర్, సారంగపాణి, రాజబాబు, బాలు, శ్రీనివాస్, ఎంపీటీసీ శీలాబాయి తదితరులు పాల్గొన్నారు.




## రైళ్ల హాల్టింగ్‌పై బిజెపి హర్షం

**కేసముద్రం, నవంబర్ 3, ప్రభాతవార్త**

కేసముద్రం రైల్వే స్టేషన్‌లో పలు ఎక్స్ ప్రెస్ రైళ్ల నిలుపుదలకు రైలే వ్శాఖ చర్యలు తీసుకోవడం పట్ల మండల బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేసారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ చొరవతో కేసముద్రంలో తిరుపతి-సికింద్రాబాద్ వెళ్లే పద్మావతి ఎక్స్‌ప్రెస్, సాయినగర్ షిరిడి-కాకినాడ, సాయినగర్ షిరిడి-విజయవాడ ఎక్స్ ప్రెస్ రైళ్లను నిలిపేందుకు చర ్యలు తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధికార ప్రతినిధి వెంకటరెడ్డి మాట్లాడుతూ కేసముద్రం రైల్వే స్టేషన్‌లో ఈ ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిలిపే విధంగా చర్యలు తీసుకోవడం వల్ల ఈ ప్రాంత ప్రజలు, వ్యాపారులు, ఉద్యోగులకు ప్రయోజనం చేకూరనుందన్నారు. ఇందుకు సహకరించిన బిజెపి నేతలకు, రైల్వేశాఖ వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## శివయ్యకు బిళ్వార్చన

**గూడూరు, నవంబర్ 3, ప్రభాతవార్త**

పవిత్ర కార్తీకమాసోత్సవ వేడుకల్లో భాగంగా గూడూరులోని సనాతన శివాలయం నిత్యపూజలతో భక్తులను అలరిస్తున్నది. ప్రతి నిత్యం ప్రతే ్యక పూజలు, అర్చనలు, అభిషేకాలతో అర్చకులు ఆలయంలో చేపడుతున్న కార్య క్రమాలను భక్తులు తిలకిస్తూ ఆది దేవతలను దర్శించుకొని తరిస్తున్నారు. నిత్య పూజల్లో భాగంగా గురువారం రాత్రి ఆలయ గర్భగుడిలో శివలింగాన్ని 365 బిళ్వ పత్రాలతో అలంకరించి పూజారులు అర్చనలు చేసారు. అంతకు ముందు యదావిధిగా ఆలయ ధ్వజస్థంభం వద్ద ఆకాశదీపాన్ని ఆవిష్కరించారు. పంచ నాదాలతో స్వామివారికి అర్పించిన నిరాజన కార్యక్రమాన్ని (పంచ హారతి) తిలకించేందుకు భక్తులు పోటీ పడ్డారు.



## ముమ్మరంగా పీఏసీఎస్ గోదాం పనులు

### పట్టుదలతో పనులు చేస్తున్న డైరెక్టర్లు

### పూర్తికావస్తున్న నల్లగుంట గోదాం పనులు

**వెంకటాపూర్, నవంబర్ 3, ప్రభాతవార్త :**

మండలంలోని నల్లగుంట గ్రామంలో నిర్మిస్తున్న వెంకటాపూర్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం గోదాం పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. పాలకమండలి డైరెక్టర్లు నల్లగుంట గ్రామానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్, మాజీ సింగిల్ విండో చైర్మన్ మందల ప్రభురెడ్డి, పెద్దాపూర్ గ్రామానికి చెందిన సింగిల్ విండో వైస్ చైర్మన్ వీరమనేని సీతారామా రావు, గుర్రంపేట గ్రామానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ కోడూరి రమేష్‌లు రూ. 35 లక్షలతో గోదాం నిర్మాణ పనులను చేపడుతున్నారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసి ఈ సీజన్‌లో రైతులకు అందుబాటులోకి తీసుకురావాలనే పట్టుదలతో పనులు చేస్తున్నారు. ములుగు పట్టణానికి చెందిన మేస్త్రీ శ్రీనివాస్ గోదాం నిర్మాణ పనులను ఇంజనీరింగ్ అధికారుల ప్లాన్ ప్రకారం చేపడుతున్నారు. 500 టన్నుల కెపాసిటి కలిగిన గోదాంను నాణ్యతా ప్రమాణాలు పాటించుకుంటూ ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణలో చేపడుతున్నట్లు వారు తెలిపారు.